REGD. No. HNL 18 ESTD: 1930 31-8-1990 శుక్రవారం రూ. 1.50 పై.

జమీన్ రైతు

సంపుటి: 61 సంచిక 35 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

ముగ్గురు మంత్రులకు ఉద్వాసన చెప్పడానికి మీరనుమతిస్తే...

నా మంత్రులు ఆరుగురిని ఉన్నపళంగా ఊడబీకేస్తాను!

చెన్నా తాజా బేరం!

ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి, కేంద్ర నాయకత్వానికి మధ్య ఇంకా సయోధ్య కుదరలేదు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం రెండు రోజుల క్రితం ఢిల్లీ వెళ్ళిన చెన్నారెడ్డిగారు, శుక్రవారం ఉదయం నాటికి రాజీవ్‌గాంధీతో ప్రత్యేక ఇంటర్వ్యూ సంపాదించలేకపోయారు. సమావేశం సందర్భంగా, కొద్ది నిముషాలసేపు రాజీవ్ గాంధీతో ప్రైవేటుగా సంభాషించే అవకాశం మాత్రం ఆయనకు లభించింది. రాజీవ్ సంహితో చెన్నారెడ్డి గురువారం మధ్యాహ్నం కేంద్ర పరిశీలకుడు శ్రీ హెచ్. కె. ఎల్. భగత్‌ను కలిసి రాష్ట్ర పరిస్థితులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన సమస్య పరిష్కారానికి ఒక ప్రత్యేక ప్రతిపాదన చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

దీని ప్రకారం చెన్నారెడ్డిగారు, అసమ్మతి మంత్రిత్రయమైన శ్రీనివాసులురెడ్డి, సుధాకరరావు, సంగీతం వెంకటరెడ్డిలకు ఉద్వాసన చెప్పడానికి అనుమతి కోరారు; అందుకు ప్రతిగా తనకు పూర్తి మద్దతుదారులైన కె. రోశయ్య, నరసింహారెడ్డి, జెంగారెడ్డి, కటారి ఈశ్వరకుమార్, శమంతకమణి, మొత్తపాటి వెంకటేశ్వరరావులను తనకు తానుగా తొలగించివేస్తానని ఆయన ప్రతిపాదించారు. ఈ మార్పులతో మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానవర్గం ఆమోద ముద్ర వేయాలన్నది ఆయన ప్రతిపాదన. అలాగే పి సి సి అధ్యక్షుడిగా శ్రీ వి. హనుమంతరావును నియమించేందుకు తనకు అభ్యంతరం లేదని ఆ జీక్ విషయంలో జానిక పట్టు పట్టబోనని చెప్పారట.

అయితే భగత్ ఈ ప్రతిపాదనకు ఔనని, కాదని సమాధానం చెప్పలేదు. రాజీవ్‌గాంధీకి స్వయంగా ఈ వాదన వినిపించమని మాత్రం సలహా ఇచ్చారట. ఈ ప్రతిపాదనద్వారా చెన్నారెడ్డి పూర్తిగా లొంగివచ్చినట్లు స్పష్టపడుతున్నప్పటికీ, చెన్నారెడ్డి తమనేదో ట్రాప్‌లో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారన్న అనుమానం వారిలో కల్గుతున్నట్లుంది. ముఖ్యమంత్రి బహుశా ఈరోజు (31తేది) రాజీవ్‌గాంధీతో సంభాషించవచ్చు. ఏదైనా నిర్ణయమంటూ జరిగితే అప్పుడే జరగాలి!

ఇదిట్లావుంటే - ఇంతకాలం ఆంధ్ర వ్యవహారాలలో చెన్నారెడ్డికి కొండంత అండగా నిలబడిన ఆర్. కె. ధావన్, గత రెండు రోజులనుంచి దూరదూరంగా తిరగడం అందర్నీ ఆకర్షిస్తున్నది. రాజీవ్ గాంధీయే ఆయనను ఈ విషయం పట్టించుకోవద్దని సూచించినట్లు చెప్తున్నారు.

ప్రత్యేకంగా పేర్కొనాల్సిన మరొక అంశం - ఈ రెండు రోజులనుంచి వ్యవసాయ మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి, ఆర్ కె ధావన్‌లు 'ఆప్తమిత్రుల' మాదిరి కలిసి సంచరించే దృశ్యాలు అక్కడక్కడా కన్పిస్తున్నాయి. ఇది విశేషంగా భావిస్తే- విశేషమే.

పి సి సి కోసం నాదెండ్ల తాపత్రయం

మంత్రివర్గంలో మార్పులు చేర్పుల విషయమై అధిష్ఠానవర్గంతో చర్చించేందుకు ఈ నెలాఖరులో చెన్నారెడ్డి ఢిల్లీకి వెళ్తున్నారన్న వార్త పొక్కటంతో మంత్రి పదవులకోసం అర్రులుచాస్తున్న ఎమ్మెల్యేలందరూ ఆయనకంటే ముందుగా ఢిల్లీకి ప్రయాణంకట్టారు. వారితోపాటు ముఖ్యమంత్రిని మార్చాలని పట్టుదలతో ఉన్న అసమ్మతివాదులుకూడా ఢిల్లీలో మకాం పెట్టటంతో రాష్ట్ర రాజకీయరంగం ఇప్పుడు ఢిల్లీకి మారింది. నాదెండ్ల భాస్కరరావు 10 రోజులకిందటినుంచే ఢిల్లీలోనే కాయింపు ప్రైవేటు సాగిస్తున్నట్లు లోగట్టు. ముఖ్యమంత్రి పదవికి పోటీచేస్తే కనీసం పి.సి.సి. అయినా దక్కక పోతుందా అని ఆయన ప్రయత్నిస్తున్నారట. చెన్నారెడ్డిని గనక మార్చలేని పరిస్థితి ఏర్పడితే నాదెండ్లకు పి.సి.సి. పీఠం ఇచ్చి చెన్నాను పరోక్షంగా దెబ్బతీయాలన్న ఆలోచనకూడా అధిష్ఠానవర్గం పరిశీలనలో వున్నట్లు నాదెండ్ల వర్గీయులు ప్రచారంచేస్తున్నారు. నాయకత్వం మార్పునిపక్షంలో చెన్నాను వ్యతిరేకిస్తున్న వై. ఎస్. రాజశేఖరరెడ్డి ప్రత్యర్థులుకూడా

—కొంత 7 పేజీలో

శుభాకాంక్షలు



శ్రీ జి. బి. కె. రెడ్డిగారి సోదరుడు కి. శే. జి. చంద్రశేఖరరెడ్డి (కొత్తూరు) జ్యేష్ఠ కుమారుడు శ్రీనివాసులురెడ్డికి; కోవూరు శ్రీ బుర్లా కోదండరామరెడ్డిగారి ఏకైక పుత్రిక హిమబిందు వివాహం 25-8-1990 తేది నెల్లూరు కస్తూరిదేవి విద్యాలయంలో వైభవంగా జరిగింది. నూతన దంపతులకు భగవంతుని కృపాకటాక్షములు ఎల్లవేళలా వుండవలెనని ప్రార్థిస్తూ, వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

బంధు మిత్రులు

చెత్త ఎత్తే తన్మయత్వమా- రాజకీయ ఏకీకరణ యత్నమా?

మున్సిపల్ కార్మికుల సమ్మె పుణ్యమా అని ఈ వారంలో నెల్లూరులో వివిధ వ్యక్తులు సంచలనాత్మకమైన భాగ్యం కల్గింది. [illegible] నెల్లూరు రాజకీయ నాయకులు ఒక్కసారిగా చీపురుకట్ట చేతపట్టి [illegible] వీధుల్ని శుభ్రపరుస్తుంటే వింతగొల్పే దృశ్యమేకదా.

ఎమ్మెల్యే శ్రీ జె.కె. రెడ్డి, 'సింహపురి సేవాసమితి' కన్వీనర్ శ్రీ ఆనం వివేకానందరెడ్డి వంటివారు కౌన్సిలర్లు, మెక్లిన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు [illegible] చీపురుకట్టలు చేతపట్టి [illegible] పెద్దమార్కెట్ [illegible] వీధుల్ని చిమ్మారు. [illegible]

[illegible]

ఈ చెత్త ఎత్తే కార్యక్రమాన్ని [illegible]

రారు. ఎమ్మెల్యే జె.కె. రెడ్డి [illegible] మున్సిపల్ [illegible] సుఖంగా ఇంట్లో ఉండిపోయి [illegible] అయినా [illegible] స్వీకరించి పనిచేయడం విశేషమే కదా! పైగా [illegible] చెత్తను తొలగించుకు [illegible] వారుఉన్నారాయన. స్వచ్ఛందంగా [illegible]

చీపురుకట్టలు చేతపట్టిన జె కె రెడ్డి, వివేక

[illegible] ఈ కార్యక్రమానికి మున్సిపల్ అధికారుల నుంచి మాత్రం [illegible] సహకారం లభించినట్లులేదు.

ఇందులో మరొక విశేషం- జె.కె. రెడ్డి ఆనం వివేకానందరెడ్డి ఇద్దరూ కలిసి పని చేయడం. [illegible] రాజకీయ ఏకీకరణకు ఈ 'కాలుష్యమే' [illegible] [illegible]

[illegible] వివేకా [illegible] మాత్రం జె.కె. వివేకపట్ల సానుకూలంగా వ్యవహరించారు!

మహిళలూ మేల్కోండి!

పి. నారాయణరావు

తరతరాల వంట వార్పై
కన్నీటి సెలయేరు
విన్నావా చెల్లీ—
ఈ దారుణ దురంతం
రైస్మిల్లై 'రక్షకభట' నిలయాలై
ఆబలల్ని కబళిస్తున్న ఉదంతం
ఆరాచకత్వం అందలం ఎక్కి
వినదించిన కీచకత్వం
కామంతో కరడుగట్టిన
[illegible] పైశాచికత్వం
తోబుట్టువును కామించే
రాక్షసజాతిది ఈ దురాగతం
చెల్లీ, ఆడదై పుట్టడమే పాపం
నీ తనువే నీకు శాపం
ఈ మ(మృ)గ జనారణ్యంలో
అర్ధరాత్రికాదు సుమా...
పట్టపగలే కరువైంది రక్షణ
మిగిలిపోయింది క్షణక్షణ భక్షణ
ఇది ఏ స్వాతంత్ర్యానికి నిర్వచనం
మరే సంస్కృతికి ప్రవచనం
మొన్నటికి మొన్న
మగాళ్ళు వడగళ్ళై
గన్ రౌడీలతో అత్యాచారం చేస్తే
ఏదోలే అని ఊరకున్నావు
మళ్ళీ మల్లంపల్లిలో మానభంగం
అయినా సహించావు, ఓర్పువహించావు
ఇలా సాగనిస్తే
మరోసారి ఉపేక్షిస్తే
మానభంగపర్వం
ఇక చరిత్ర చర్విత చర్వణం
అందుకే మగువలంతా ఒక్కటై
రౌడీయిజాన్ని తరిమికొట్టండి
మహిళలంతా మేల్కొని
ప్రత్యేకదళంగా ప్రతిఘటించండి
సంపండి సంపండి పోరు
ఆనాడే మీ సమస్యలు తీరు!

[illegible] దగ్గరకావడానికి- ఇద్దరికీ రమేష్‌రెడ్డి ఉమ్మడి శత్రువు కావడం కారణమైనా కావచ్చు.

వీరిద్దరి కలయికే నిజమైతే, టౌన్ రాజకీయాలలో విశేష మార్పు వుంటుంది. మునిసిపాలిటీపై ఆసక్తి కల్గిన వర్గాలు టౌన్‌లో ఇప్పుడు నాలుగున్నాయి అందులో రెండు ఒకటైతే రంజేకదా! ★

పినాకినీ తీరం

పెన్నమ్మ మా మంచిది!

తరతరాలుగా గోదావరి ఉగ్గిస్తున్న తయారీ [illegible], నష్టపోతున్న గండదగోళం, సృష్టిస్తున్న విలయాన్ని చూస్తుంటే మన పెన్నానది ఎంత మంచిదా, ఎంత సౌమ్యమైనదా, ఎంత శాంతమైనదా అనిపిస్తుంది. ఉత్తర భారతంలో మనం పరమ పవిత్రంగా ఎంచే గంగ, బ్రహ్మపుత్ర, యమునవంటి మహానదులు ప్రజలపాలిట శాపాలుగా పరిణమిస్తున్నాయి; సర్వనాశనం చేస్తున్నాయి. దక్షిణదేశంలో మన గోదావరి కూడా వాటితో చేతులుకలిపినట్లుంది. 1986 లో ఉగ్రరూపందాల్చి కనీ వినీ ఎరుగని బీభత్సాన్ని సృష్టించింది. ఇప్పుడు మరలా అదే భయంకరరూపాన్ని దాల్చి పాడుగొడ్డి ఆటకు తాండవించింది. ప్రజలకు అన్నంపెట్టాల్సిన పుణ్యనదీమతల్లి ప్రజలసుఖసంతోషాలు [illegible] పవిత్రజలాలు ఇట్లా ప్రళయంగా మారుతుంటే ఇక బ్రతుకేముంది?

పెన్న గోదావరిలా పొంగిన నది కాదు. కాని ఎంత మంచిది, ఎన్నిరకాలుగా మంచిది, ఎంత ఉపకారి, ఎంత సాత్వికురాలు, ఎంత చిన్నది. ఎంత పురాతన—[illegible] పెట్టదు. అందువల్లే పెన్నమ్మ నెల్లూరీయులకు చిన్నమ్మ అయింది. [illegible]

[illegible] నెల్లూరీయులను నాగరికులను చేసింది, సంస్కారవంతులను గావించింది. సింహపురికి చిన్నెలు వన్నెలు చేకూర్చి మేలినగరంగా పేరు తెచ్చింది, నెల్లూరు నారీమణులను కవులను కావాలనిపించింది, శ్రీరంగం ఊర్చాత శ్రీరంగనాథ సుప్రసిద్ధం గావించింది పెన్న!

ఈవిధంగా నెల్లూరీయుల నిరంతర [illegible] పెన్నమ్మ. [illegible] పెన్నమ్మ.

గోదావరివంటి నదులు ప్రజలను కోల్పోతున్నా, వారి దేశ [illegible]

చేయిస్తున్న ఈ సమయంలో, నుకులాం సుఫలాంగా నెల్లూరీయులకు సుభ్రసన్నంగా వున్న పెన్నమ్మ స్మరణకు వచ్చింది!

స్వామీ, వినాయకా,

అయ్యా నీవు ఏ యుగంవాడివో, ఏ లోకంవాడివో, ఏతరంవాడివో నీ కేటాఫ్ [illegible] తెలియదు గాని, కూలోకానికి విశ్వసనీయ నాయకత్వం వహిస్తూ [illegible] కలు చేయించుకుంటూ, పూజలందుకుంటూ [illegible] నిన్ను చూస్తే ఆశ్చర్యం కల్గుతున్నది. ఏమిటంత [illegible] దనం [illegible] యువకులు [illegible] కలుకుంటే మరీ ఆశ్చర్యపడవలసివుంది.

నీటొట్ట భయంకరంగా వుంటుంది; [illegible]

[illegible]

—కావర 8 వ పేజీలో

జమీన్‌రైతు

"రెడ్డొచ్చె మొదలాడు"

ప్రభుత్వం మారినప్పుడల్లా కాలం పరీక్షకు నిలిచి, ప్రజల ఆమోదం పొందిన వ్యవస్థలు విధానాలు మారడం ఆరోగ్యకరం కాదు. భిన్నమైనపార్టీలు అధికారానికివచ్చినప్పుడు ఆర్థిక సాంఘిక సిద్ధాంతపరమైన విధానాలమార్పు సహజం. కాని పాలనాపరంగా సువ్యవస్థీకరమై ప్రజలు అలవాటుపడిపోయిన కొన్నివిషయాల్లో కేవలం ప్రభుత్వాధిపతుల వ్యక్తిగత ఇష్టాయిష్టాలకనుగుణంగా మార్చుబడడం మాత్రం అనుచితమే అవుతుంది. ఒక ప్రభుత్వం చేసినదానిని తర్వాత వచ్చే ప్రభుత్వం కేవలం పంతానికి మార్పుచేయడమనేదికాకుండా, అందులో మంచిని కొనసాగించి, చెడును పరిత్యజించడం బాగుంటుంది.

తెలుగుదేశం ప్రభుత్వం, దాని అధినాయకుడు ఎన్. టి. రామారావు అధికారానికి వచ్చీరాగానే కాంగ్రెస్‌మీద గ్రుడ్డిద్వేషంతో, వ్యక్తిగతంగా తన ఆధిక్యతను చాటుకోడానికి మార్పులు రద్దులతో ప్రభుత్వ వ్యవస్థనే అస్తవ్యస్తం చేసివేశాడు; పరిపాలనను గందరగోళం గావించాడు; వద్దురాజాలు అనిపించుకొని ఏడేళ్ళకే దింపివేయబడ్డాడు. తెలుగుదేశం ప్రభుత్వంలో కొన్ని మంచిపనులూ జరగకుండా పోలేదు. కిలో రెండురూపాయల బియ్యం, తెలుగు గంగ, శాశ్వత గృహపథకం వంటివి వాటిలో కొన్ని. రాష్ట్రానికి సంబంధించి నంతవరకు ముప్పయ్ ఆరేళ్ళపాటు ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలిన కాంగ్రెస్, ఒక సినిమా నాయకునిచేత ఓడిపోయి అవమానంపాలై మళ్ళీ అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ రామారావుగారి రద్దుల పద్దు నుండి పాఠాలు నేర్చుకోవాలి

ముఖ్యమంత్రి చెన్నారెడ్డి చేయతలపెట్టిన కొన్ని మార్పులు చేర్పులు సమర్థనీయంగానే వున్నాయి. గ్రామాధికార్ల వ్యవస్థను పునరుద్ధరించి, గ్రామస్థాయిలో ప్రభుత్వానికి పునాదినేర్పరచడం అభినందనీయమే. శాసనసభ నియోజకవర్గము, రెవిన్యూ– ప్రజాపరిషత్తు మండలాల పరిధిని ఒకటి చేయడమూ ప్రయోజనకరమైన చర్యే. కిలో రెండురూపాయల బియ్యంకు సంబంధించి దొంగకార్డుల ఏరివేత కార్యక్రమం చిత్తశుద్ధితోకూడినదైతే ఆక్షేపించవలసిందికాదు. తెలుగుదేశం హయాంలో దొంగకార్డులు విపరీతంగా వుండినాయనేది ప్రతి ఒక్కరికి తెలుసు. దొంగకార్డులను ఏరివేసి ఆలజడిని కల్గించుకోకుండా, ఆ పద్దుక్రింద ఖర్చు తగ్గించుకొనేందుకు, బియ్యం కొరతను తట్టుకునేందుకు, చౌకడిపోలకు సరఫరాచేయాల్సిన బియ్యం కోటాలో చెప్పకుండా కోతపెట్టేవాడు ప్రభుత్వం సరఫరా తగ్గించినా, డీలర్లు దుర్వినియోగంచేసినా నోరుచచ్చిన జనం కాలట్టి జరిగిపోయింది. ప్రజలను అవిధంగా వంచించకుండా, అర్హులైనవారి కార్డులు అట్లనేవుంచి, అర్హతలేనివారివి, దొంగపేర్లతోవున్న కార్డులను ఏరివేయడంలో తప్పేముంది? అర్హులైన పేదవారికి అన్యాయం జరగకుండా చూడడం అవసరమే కాని, దీన్నొక సమస్య చేయడం రాజకీయ లబ్ధికోసమే ననిపిస్తుంది!

కాని చెన్నారెడ్డిగారు చేజేతులా ఒక అలజడిని సృష్టించుకోబోతున్నారు. ఇక ఆఫీసులు వారంలో ఐదురోజులు మాత్రమే పని చేయుండాలనేది ఆయన సంకల్పం; ఆఫీసు పనివేళలను ఉదయం పదున్నరనుండి మధ్యాహ్నం రెండుగంటలవరకు మార్చాలనేది ఆయన కోర్కె. ముఖ్యమంత్రిగారి ఈ సంకల్పం అమలుకురావడానికి ఎంతో కాలం పట్టకపోవచ్చు. ఇది కొత్తసంస్కరణేమీకాదు; గతపర్యాయం చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా అమలుజరిపి రద్దుగావింపబడినదే! ఐదురోజుల వారానికి ప్రభుత్వోద్యోగులు తమ హర్షాన్ని ప్రకటిస్తున్నారు; పనివేళలమార్పును వ్యతిరేకిస్తున్నారు. ప్రజలకు సంబంధించినంతవరకు ఈ మార్పులు రెండూ అననుకూలమైనవేకాదు, నష్టదాయకమైనవికూడా. ప్రస్తుతం వారానికి ఆరురోజులు, రోజుకు ఏడుగంటలపాటున పనిచేస్తేనే కాగితాలు కదలడంలేదు. ఇక రోజుకు ఒకగంట, వారానికి ఒకరోజు తగ్గితే పరిస్థితి ఎట్లావుంటుందో వూహించుకోవచ్చు. ఇటు ప్రజలకు, అటు వుద్యోగులకు అనుకూలంలేని ఈ ప్రతిపాదనను విరమించడం మంచిది.

ఇదేకాదు ఏ మార్పు అయినా రెడ్డొచ్చె మొదలాడు విధంగా వుండకూడదు.

జమీన్‌రైతు

30-8-1940

16 పేజీలు అణా

గూడూరులో సంస్కరణ వివాహము

తే 27-8-40 ది రాత్రి విజయనగరం నివాసియగు శ్రీ భమిడిపాటి వీరశర్మగారికిని, తూర్పుగోదావరిజిల్లా పెనుమళ్ళ నివాసిని శ్రీమతి వర్ధనమ్మగారికిని గూడూరులో హిందీ పండితులు శ్రీ ఎ ఎల్. సాంబశివరావుగారి అధ్వర్యమున వారి స్వగృహములో వివాహం జరిగింది. వరునిది ప్రథమ వివాహం. వధువు బాల్యవితంతువు. రెండు బాగుంది జరుపుట వైదీకులే!

ఇది మూడవ సంస్కరణ వివాహం ఈ కటీరంలో జరిగింది. పంతులుగారు యిలాంటి వివాహాలు పట్టుపట్టి చేయిస్తారు. మాంగల్యధారణ జరుగుతుండే పంతులుగారి ఆ చూపుల్లో ఆశీర్వాదాలు దొర్లుతుండినవి.

ముసలి పెండ్లిండ్ల ముచ్చట్లు

రాపూరు పెండ్లి

అదివెలమ కులాలంకారుడు 60 సం॥ కత వృద్ధవు అయిన ఒక 'యువకుడు' 9 తేది ఒక 16 సం॥ బాలికమెడలో బలవంతపు పుస్తెగట్టాడు ఈయనకు 50 సం॥ భార్య, 24 సం॥ కూతురు, మనుమడు కొత్త పెండ్లి కూతురి వయసుగల మనుమరాలు వున్నారు

ఈ పెండ్లి ప్రథమ భార్యకు, కూతురికి, మనుమరాలికి, అల్లునికి, తల్లికి, చెల్లెలికి, మేనకోడలికి. బంధువులకి, గ్రామస్థులకి, వారింట్లో వుండే కుక్కకు, కోడికి, జాతి గేదె, పిల్లిన్నింటికి కూడా ఇష్టం లేదు. అసలు పెండ్లికూతురు కన్నీటి ధారలేంతే పెండ్లి జరిగిందంటే కాలదా!

ఎందుకయ్యా! ఈ ఘోరకృత్యాలు

50 ఏళ్ల క్రితం ఈ వారం

చూస్తూ మానవసంఘం బ్రతికివుండి మాత్రం?

శివ! శివా!!

తుమ్మలతలుపూరులో మరొక ఘోరం

ఇక్కడి ధనవంతుడు, పలుకుబడిగలవాడు అయిన ఒక కమ్మదొర వున్నాడు. వీరి కుమార్తె, 14 సం॥ నిండీనిండని సుకుమారవతి, అందగత్తెను కొత్త మైకాధనాశతో మరో ముసలి పెండ్లికొడుక్కిచ్చి పెండ్లి చేస్తామని ప్రచారంగూడా జరిపారట.

నేడు కమ్మ సంఘం ఆంధ్రదేశంలో ఆదర్శప్రాయంగా వుండాలని పట్టగల్తే ఈ బాలవేశ వయసులో ఈ పెండ్లి వివాహాలార్త గోష్టిపెట్టిగా యుండగలదు.

నెల్లూరు జిల్లారాజకీయ మహాసభ వాయిదా

ఈ నెల్లూరుజిల్లా రాజకీయ మహాసభకు ప్రస్తుతం శ్రీయుత పి రాజగోపాలాచార్యులు మొదలగువారు అని కార్యనుగు కార్యములచే రాలేమని తెలుపుట చేతను, ఇంకను గ్రామాదులలో నాట్లు పూర్తికాక ప్రజలు వ్యవసాయ పనులలో నిమగ్నులై యుండుటచేతను గ్రామాదులన్నింటినుండివచ్చు ప్రతినిధుల సౌకర్యము కొరకును, సెప్టెంబరు మాసాంతమునకు ఈసభ వాయిదా వేయబడెను.

—ఎం. హనుమంతరావు

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి.

తడ తమాషాలు. తప్పొకరిది–శిక్షొకరికి

పేదకృష్ణమ్మర్తైనా నవ్వకరిదేసేది తమ్ముడు గోవిందసామే! ఆ విషయం ఓవర్‌సియ్యరు, అసిస్టెంటు ఇంజనీయరుకు తెలుసు. రెస్టుహౌసులో సామానులు పోయినవని వాటన్నా తొలగించి కొత్తవాటి పెట్టమన్నారు ఇంజనీయరు. చివరకుజరిగిన శిక్ష నామకార్థపు కృష్ణమ్మకే! ఎవని అజామాయిషీలో సామానులు పోయినవో ఆ గోవిందసామినే అపాయంటు చేశాడు. ఇది వెంకటగిరి రాజ్యం కాబట్టి అందరికీ అదే తిక్క ఉంటుందని నా వూహ.

అగ్రవర్ణాలలో పుట్టడమే నేరమా?

బి. సి. లకు ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని తీసుకున్న నిర్ణయం పూర్తిగా అసమంజసమైనది. రాజకీయ ప్రయోజనాలకోసం, జనతాదళ్ లోని అంతర్గత కలహాలనుండి తప్పించుకోవడంకోసం వి. పి సింగ్ పన్నిన ఎత్తుగడ ఇది.

రిజర్వేషనుద్వారా ఉద్యోగం పొంది, కనీసం నెలకు రెండువేలలెక్కన సంవత్సరానికి 24 వేలు సంపాదించే బిసి కులస్థుడి కుటుంబానికి స్కాలర్‌షిప్ సౌకర్యాలు, మళ్ళీ ఉద్యోగాలు పొందడానికి మళ్ళీ రిజర్వేషన్లు లభిస్తాయి. అగ్రవర్ణం వారు బికారులైనా రిజర్వేషన్లులేవు. ఆరువేల ఆదాయపరిమితిలో సౌకర్యాలుపొందమంటున్నారు. సంవత్సరానికి ఆరువేలం ఆదాయంతో పిల్లలనెట్లా చదువుకొవ్వాలి, పొట్టకూటిని ఎట్లా కొన్నాళ్ళు అని రెవిన్యూ అధికారులు యక్షప్రశ్నలు వేస్తారు. సర్టిఫికేటు ఇవ్వడానికి!

బిసిలలో లక్షాధికారులకు రిజర్వేషన్లు అగ్రవర్ణాలలో ఆదాయ పరిమితి! ఏమిటీ అన్యాయం? అగ్రవర్ణాలకు పరిమిత ఉద్యోగాలు. అపరిమిత నిరుద్యోగులు. ఈదేశంలో అగ్రవర్ణంలో పుట్టడమే నేరమా? 90 శాతం మార్కులు సాధించిన విద్యార్థికంటే 40 శాతం మార్కులు వచ్చిన విద్యార్థికి కాలేజీలో సీటు రావడం న్యాయమా? ప్రతిభకు ఈ దేశంలో తావు లేదా? మెడికల్, ఇంజనీరింగ్‌లలోకూడా రిజర్వేషన్లు కల్పించడం శంతవ్యమైన విషయమా? దీనివల్ల ప్రతిభ మరుగున పడిపోవడం లేదా! రిజర్వేషన్లపై మేధావి వర్గం ఆలోచించాల్సిన అవసరంవుంది లేదా కాంతిరందారి నెన్నటికీ క్షమించదు.

నెల్లూరు —కృష్ణం శ్రీనివాసులు

(ఎం కాం)

ఫైనల్ ఆర్ట్స్ కార్యదర్శి

శ్రీ సర్వోదయ పి జి సెంటర్

—కొరవ 7 వ పేజీలో

సంపన్న దేశాల చెత్త తొట్లుగా మారిపోతున్నాయి పేద దేశాలు

(గతవారం తరువాయి)

ఇంధన శక్తి అవసరమైన వ్యవసాయంతోపాటు మనం సాధించిన పారిశ్రామికాభివృద్ధికూడ భూగోళంపై తన దుష్ప్రభావం చూపుతోంది. ఇంధన శక్తి వినియోగాన్ని గణించటంద్వారా పారిశ్రామికాభివృద్ధిని లెక్కగట్టవచ్చు.

సృష్టిలో ప్రతిజీవి తన అవసరాలకు సూర్యరశ్మిద్వారా లభించే ఇంధనశక్తినే ఉపయోగిస్తున్నది. కాని మానవుడు మాత్రం కొలది వనరులపైనే తన వృష్టిని కేంద్రీకరించాడు. పైపెచ్చు భూమిపై సృష్టికే మూలకారణమైన సౌరశక్తిని వినియోగించటంలో తెలివితక్కువ తనం!

ప్రపంచ జనాభాలో కేవలం 16శాతం మాత్రమే వున్న అభివృద్ధి చెందినదేశాలు ప్రపంచ ఇంధన వనరుల్లో 51 శాతం వినియోగిస్తున్నాయి.

ప్రపంచంలోని 160 పైచిలుకు దేశాల్లో 137 దేశాలకు ఇంధనం కొరతవుంది. అవి 60 శాతం పైగా ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్నాయి. ఇవాళ 88 శాతం ఇంధన అవసరాలకు ఇతరులపై ఆధారపడివుంది.

అభివృద్ధి చెందిన దేశాల్లో తలసరి ఇంధన వాడకం ... ఎక్కువ దేశాలలో అటువంటి మాత్రమే

అభివృద్ధి చెందిన దేశాల ఇంధన అవసరాలను తీర్చటానికి వర్ధమానదేశాలు గమనహాజ వనరులను ... చెల్లిస్తున్నాయి.

వికసించిన దేశాలతో కన్నా అమెరికాలో పెట్టుబడి వాడుకరెట్లు ఎక్కువ ధాన్యం

శ్రీ బి. మల్లికార్జున్
బి.ఇ.
అధ్యక్షుడు
ఎన్విరాన్‌మెంటల్ సొసైటీ
నెల్లూరు

పండుతుంది. కాని ఇంధనశక్తి ఖర్చు 835 రెట్లు ఎక్కువగావుంది. ఆగ్నేయాసియాలోని సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే అమెరికా ధాన్యం ఇంధనపరంగా 350 రెట్లు ఎక్కువ ఖర్చుతో కూడుకొన్నది. (ఉచితంగా లభించే సూర్యరశ్మిని పరిగణించకుండానే).

మనం ఖర్చుచేసే ఇంధనశక్తికి వివిధ ఆహారోత్పత్తులవల్ల మనకు లభించే ఇంధనశక్తికీగలనిష్పత్తి 1.5నుండి 8 వరకువుంది. 1970లో ఫ్రాన్స్ 1.5 రెట్లు ఎక్కువ ఇంధనం ఖర్చుపెట్టగా, ఇంగ్లండు 8 రెట్లు ఎక్కువ ఖర్చుపెట్టింది.

ఈ నిష్పత్తి ఆహారపు పంటలకు కేవలం 0.8 కాగా; పశువుల పెంపక కేంద్రాలకు 6 గాను కోళ్ళఫారాలకు 10 కి మించివుంది.

కోళ్ళఫారాలద్వారా మనకు లభించే ఇంధనశక్తి [ఆహారపు కాలరీల విలువ] కన్నా 10 రెట్లకు మించి ఎక్కువ శక్తిని [విద్యుత్ పెట్రోలు వగైరా] మనం ఖర్చు పెట్టాల్సివస్తోంది.

విదేశీ మారకద్రవ్య సంపాదనకు పేద దేశాలు, ఎగుమతులకోసమే నిర్దేశించబడిన పరిశ్రమలకు ప్రాధాన్యతనిస్తున్నాయి. ఆ పరిశ్రమలకు రాయితీలు ప్రోత్సాహకాలు ఇచ్చి పెంపొందిస్తున్నాయి. దీని వల్ల ఇంధనపరంగా జీవావరణ పరంగా కోల్పోతున్న విలువలను పరిగణనలోనికి తీసికోవటంలేదు.

ఎక్కువగా ఇంధనం అవసరమై, వాతావరణ కాలుష్యాన్ని కలుగజేసే పరిశ్రమలను ధనికదేశాలు పేదదేశాలకు తరలిస్తున్నాయి. మహాప్రసాదమని కళ్ళద్దుకొని పేదదేశాలు వాటిని స్వీకరిస్తున్నాయి.

ధనికదేశాలు తమ పరిశ్రమలు వెలువరించే విషపదార్థాలను పేద దేశాలలోని

—తరువ 11 వ పేజీలో

పతాక రెపరెప, కన్నీటి టపటప

"రసిక"

[14-8-90 తేదిన విశాఖపట్టణంలోని పోర్టుస్కూలు విద్యార్థులు కొందరు గోడలుకూలి బలి అయిన విషాదసన్నివేశాన్ని పురస్కరించుకొని...]

విశాఖ పోర్టుస్కూలు విద్యార్థుల్లారా!
నిగండిపుల్లారా! ఉదగాత్రుల్లారా! రక్తసిక్తగాత్రుల్లారా!
విసురుకుంటూ వానకురిస్తే, కక్కుర్తి కంట్రాక్టర్లతో
నిర్మించబడిన ఇంజనీర్లుకట్టిన మీ స్కూలుగోడలు కదిస్తే,
తరకలువేస్తూ ఒళ్లు అనలొవ్వన అవకాయింగా వర్షే
మరుసటిరోజు ఆగస్టు పదిహేనుగ్గాను అలంకారాలు చేయవస్తే,
మీకు జరిగినదేమిటి?
మాతాపితలైన మీ తల్లిదండ్రులు కోరినదేమిటి?
ఆగస్టు పదిహేను రానూవచ్చింది; పోనూపోయింది.
రాష్ట్రాధినేతలు, దేశాధినేతలు ఎలుగెత్తి
దయ్యమంటూ దేశంను మార్మోగించడమూ జరిగింది
కె. జీనుండి కాలేజీవరకు అన్ని విద్యాలయాల్లోనూ
కేజీలకొంది చాక్లెట్లు తెప్పించుకోవడము, పంచుకోవడమూ జరిగింది.
పాఠశాలలన్నింటా (బహుశా మీ స్కూల్లోనూడా).
పతాకావిష్కరణమూ, అది రెపరెపలాడటమూ జరిగింది.
దాని రెపరెపలను, కన్నీటి టపటపలతో చూస్తున్నాను నేను.
ఆ రెపరెపలను చూడలేకపోయిన మిమ్మల్ని
ఆ రెపరెపలను కర్రదేహులతో చూస్తూన్న మిమ్మల్ని
ఆ రెపరెపలను కిక్కుకిక్కుమంటున్న గుండెలతో పరిశీస్తున్న మిమ్మల్ని
కవినైవుండీ, ఓదార్చలేక, ఓడిపోయి, మీకు
కాపిరంగు సలాంచేస్తున్నాను, అందుకోండి!
తెల్లరంగు నమస్తే చెబుతున్నాను తీసుకోండి!
ఆకుపచ్చవన్నె సాల్యూట్ కొడుతున్నాను స్వీకరించండి!
ధర్మచక్రం మాటున దాగి
దండం పెడుతున్నాను చిత్తగించండి!

వెంకయ్యస్వామి మహిమల పుస్తకం

నెల్లూరుకు దక్షిణంగా పదిహేను కి.లో మీటర్ల దూరంలోవున్న గొలగమూడి గ్రామంలో దిగంబరుడు శ్రీ వెంకయ్య స్వామివారు వెలసివున్నారు. ప్రతి శనివారము వేలాదిజనము ఆ పుణ్యస్థలిలో వున్న స్వామివారి సమాధిని, స్వామి జీవించివుండగా నివసించిన పూరిపాకల్లో, ఇప్పటికీ అఖండంగా వెలుగుతున్న అగ్నిగుండము (ధుని) దర్శించి వస్తున్నారు. అక్కడకు వచ్చిన భక్తులందరికీ భక్తమండలి ఏర్పాటుచేసిన అన్నదానము నిత్యమూ జరుగుతూవుంది.

స్వామివారి మహిమలను, కథలుగాథలుగా చెప్పుకుంటున్నారు. ఆగస్టు ఇరవైనాలుగున స్వామివారి వర్ధంతి సమారాధన జరగు సందర్భం పురస్కరించుకొని శ్రీ దంపూరు రామకృష్ణ, శ్రీ రామావధూల శ్రీశైలంగారలు, స్వామిపై "అవధూతజ్యోతి" అనే పుస్తకాన్ని రచించి భక్తులకానికి అందించారు. స్వామివారు జన్మించిన స్థలం మొదలు, వారు తిరిగిన అన్ని ప్రదేశాలు, వారు వెలసిన గొలగమూడి ఆశ్రమం వరకు శ్రీ దంపూరు రామకృష్ణ తిరిగారు. ఒక్కొక్కస్థలంలో శ్రీస్వామివారి వివరాలు సేకరించారు. ఆయాప్రదేశాల్లో వున్న భక్తులనుంచి శ్రీస్వామివారి మహాత్మ్యాలకు సంబంధించిన వివరాలు, స్వామి పాదంమోపిన చోట భక్తుల ఇండ్లలో గోడలకు వ్రేలాడుతున్న స్వామివారి చేతి వ్రేళ్ళ ముద్రలున్న కాగితాల ఫోటోలను సంపాదించారు. స్వామివారు తమ కిమ్మలతోను, భక్తులతోను జరిపినసంభాషణలను సేకరించారు. ఈ అమూల్య విషయాలను, ఫోటోలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. ఈ విషయ సేకరణలో రామకృష్ణ శ్రమ ఎంతో వుంది అనడంకంటె స్వామిపట్ల అతని భక్తి అపారమని చెప్పటం సమంజసం.

గ్రంథ సమీక్ష
అవధూత జ్యోతి
రచయితలు:
దంపూరు రామకృష్ణ
రామావధూల శ్రీశైలం
వెల రూ. 8.00
సమీక్షకుడు:
గ్రిద్దలూరు గోపాలరావు

స్వామివారి మహిమలకు సంబంధించి భక్తుల అనుభవాలు అసంఖ్యాకం. ఇరవైమంది భక్తుల అనుభూతులను గరయిల రామకృష్ణ సేకరించి వారిపేర్లతో కూడా పుస్తకంలో ప్రచురించారు. కలువాయిలో రెవిన్యూ ఇన్‌స్పెక్టరుగావుండి, ఈనాడు కలెక్టరు ఆఫీసులో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న శ్రీ వి. యన్. కృష్ణారావు, స్వామివారితో తన అనుభూతిని తరంగం 1 లో చక్కగా వివరించారు. స్వామివారి మాటల్లో "అవుర్తిలేవయ్యా 120 రోజులకు కార్యం. అరోజు కర్యాం. మీ ఇంటిలో రెండు పొయ్యిలు

—తరువ 11 వ పేజీలో

సణుగుడు

- పోలీసులతో ఎందుకు పేచీ?
- రెడిమేడ్ అంగళ్ళ ఘరానా మోసం

"పోలీసులతో ఎందుకు తిరికే పేచీ పెట్టుకుంటావు?"

"ఇందరు మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్దపెద్ద పత్రికల విలేఖర్లు మేధావులకు లేని దురద నీకుమాత్రం దేనికి?"

"పోలీసులమీద ఇష్టంవచ్చినట్లు వ్రాసి వీధులలో ఎట్లా తిరగగల్గుతున్నావు?"

ఈమధ్య కొంతకాలంగా జమీన్ రైతులో నెల్లూరుజిల్లా అసమర్థ పోలీసు యంత్రాంగంపై వచ్చిన వార్తలకు స్పందిస్తూ, మిత్రులు నాకు చేసిన హితబోధలివి. ఒక్క ఎడిటర్ శ్రీ దుగ్గిశెట్టి వెంకటరమణయ్యగారు మాత్రం ఫోన్‌చేసి అంత ధైర్యంగా వ్రాసినందుకు అభినందనలు తెల్పారు

నిజమే, పోలీసులతో విరోధం తెచ్చుకోవడమంటే కొరివితో తలగోక్కోవడమేననే విషయం నాకు బాగా తెలుసు; ఎప్పుడూ వారిచేతికి చిక్కలేదు కాని..దొరికితే సున్నంలోకి ఎముకలేకుండా కుళ్ల బొడవడానికి ప్రయత్నిస్తారనే సంగతి బాగా తెలుసు; పూర్ణచంద్రరావుగారు ఎస్ పి గా వున్నప్పటినుంచీ పోలీసుల కళ్లు నామీద వున్నాయనే విషయమూ తెలుసు ఒక సి ఐ స్థాయి అధికారి అయితే ఎదురుపడినప్పుడల్లా నాపైప

డోలేంద్ర

—తరువ 10 పేజీలో

ఒక గూడూరు పౌరుడి ఆవేదన

'బ్రతికున్న మనిషెవ్వడూ గూడూరు ఆస్పత్రికి పోకూడదు'

గూడూరు ఆస్పత్రి దుస్థితిపై 10 తేది సంచికలో ప్రచురించబడిన వార్తకు ప్రతి స్పందిస్తూ కోటాయి పాఠకుడు శ్రీ ఎ వెంకయ్య ఒక సుదీర్ఘ లేఖ వ్రాశారు. వెంకయ్య అన్నట విద్యావంతుడు. ఆయన పేరు ఒక రైల్వేలో పనిచేసి, డిగ్రీలు రెండు రైల్వే తాలూకు కోటాయి ఇండియా బ్యాంక్ లీగల్ సెల్‌లో ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. దాలా పొన్నూరు. అటువంటి వ్యక్తి అంత పెద్ద లేఖ వ్రాశాడంటే, ఆ ఆస్పత్రి ఎంత దారుణ పరిస్థితుల్లోవుందో ఊహించుకోవచ్చు. ఆయన మాటలు కొన్ని చదవండి!

"గూడూరు ప్రభుత్వాస్పత్రి దుస్థితి అనాదిదిగాదు; పది పదిహేనేళ్ళనుంచి అల్లనేవుంది. అందుకోవి డాక్టర్లుగాని, ఇతర సిబ్బందిగాని ఏనాడూ తమ డ్యూటీని సక్రమంగా నిర్వహించరు. డాక్టర్ల రోగులపట్ల కొన్ని సందర్భాలలో అతి క్రూరంగా ప్రవర్తిస్తుంటారు."

"ఈ ఆస్పత్రిలో ఏ రోగానికైనా దొరికేవి రెండేరకాల మందులు. అవి-తెల్ల మాత్రలు, ఎర్రసీసా. అంతకంటే మంచి మందులవస్తే కాంపౌండర్ల ద్వారా దుకాణ ప్రక్కనున్న మందుల షాపుల్లోకి వెళిపోతుంటాయి. ఈ ఆస్పత్రిలో దంతచికిత్స విభాగం ఒకటివుంది. ఎప్పుడుపోయినా అక్కడ ఒక స్వీపరో, స్కావెంజరో కూర్చొనివుంటారు. డాక్టరుగారు ఇంకా రాలేదనేది ఎప్పుడూ వినవచ్చే సమాధానం. కాంపౌండరుగారూ అరుదుగా వస్తుంటారు.

జిల్లావార్తలు

గంటలతరబడి వేచివున్నతర్వాత ఆయన దర్శనభాగ్యం కల్గినా-మాదగ్గర సిమెంట్ లేదు; గూడూరు బజారులో ఫలానా డాక్టరుదగ్గరకుపోండి అని సమాధానం చెప్తారు. ఇక్కడి డాక్టర్లకి పర్సనల్ జీతాలకు రాలవు ఇళ్ళదగ్గర ప్రైవేట్ ప్రాక్టీసుతో వేలు సంపాదిస్తారు. అందువల్లే ఆస్పత్రిలోని రోగులన్నా, ఆస్పత్రి అన్నా అంత నిర్లక్ష్యం."

"పదేళ్ళక్రితం నా స్వంత అనుభవం ఒకటి చెప్తాను. బ్రతికున్న మనిషెవ్వడూ ఈ ఆస్పత్రికి పోకూడదని తెలిసినా-ఆనాటి నా ఆర్థిక పరిస్థితివల్ల పోవలసి వచ్చింది. ఎదురుగా సి ఆర్ రెడ్డి ఆస్పత్రి వుందని తెల్సినా, చికిత్సదానికి అనాడు జేబులో 5 రూపాయలు లేవు. అప్పట్లో అక్కడ డాక్టర్ రాజగోపాలరెడ్డి అనే వైద్యుడు వుండేవాడు. నా ముందు క్యూలో ఒక ముసలిరోగి. 80,85 సంవత్సరాలుంటాయి. విల్విలవుండినాడు. ఆ వృద్ధుడు తనకేమి బాగాలేదో చెప్పేలోగా, డాక్టర్ రాజగోపాలరెడ్డిగారు తన చేతిలోవున్న ఇంక్ పెన్‌తో ఆ వృద్ధుడి చేతిమీదపొడిచి, 'నీకేమిజబ్బు' అని గద్దించి అడిగాడు. పాపమా ముసలి రోగి అంతకు ముందు తను పడుతున్న బాధకంటే డాక్టరు పెన్‌తో గుచ్చినబాధకి విలవిలలాడి పోయాడు. ఆస్పత్రికి రోగులెందుకు వస్తున్నారో మర్చిపోయి తమ అహంకారంతో, అజ్ఞానంతో రోగుల్ని నరకయాతన అనుభవింపజేసే ఇటువంటి డాక్టర్లని పాకిస్తానులో మాదిరి కొరడాలతోనో రాళ్ళతోనో, కొట్టి శిక్షించినా పాపం లేదనిస్తుంది".

ఇవి వెంకయ్యగారి లేఖలోని కొన్ని ముఖ్యభాగాలు. పదేళ్ళక్రితం ఆయన చూసినటువంటి వైద్యరాక్షసులు ఇప్పుడక్కడ లేకపోవచ్చుగాని - గూడూరు ఆస్పత్రి ధ్వాన్నస్థితిమాత్రం సహించరానిదిగావుంది. ఇద్దరు మంత్రుల స్వంత ఊర్లో ఈ పరిస్థితి వుండడం దారుణం కదా!



నెల్లూరు ఎ సి మార్కెట్లో కుళ్ళిన చెత్తను గంపలకెత్తుతున్న ఎమ్మెల్యే జె కె రెడ్డి, ఆనం వివేకానందరెడ్డి!

రాపూరు మండలాధ్యక్షుడిపై సర్పంచ్‌ల ఆగ్రహం

తమ మండలాధ్యక్షుడి అవినీతి, అక్రమాలు, ఇతర 'లీలలు' శృతిమించి పోతున్నాయని 18 మంది రాపూరు మండల సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆయన్ను తక్షణం తెలుగుదేశం పార్టీ నుంచి తీసివేయాలన్నది వారి కోర్కె. మండలాధ్యక్షుడి ప్రవర్తనాతీరు గ్రామాలలో తెలుగుదేశంపార్టీని దెబ్బతీస్తున్నదని, శాసనసభ ఎన్నికల్లో పార్టీ ఓటమికి ఆయనపై ప్రజలలోగల వ్యతిరేకత ఒక కారణమని, ఇటీవలికాలంలో ఆయన వ్యక్తిగత లీలలు కొన్నింటివల్ల పార్టీ మరీ బలహీనపడిపోయిందని వారంటారు.

జిల్లా కన్వీనరుగారి స్వంత నియోజకవర్గం-ఆయనదృష్టిలో ఈ అల్లరిపనులు పడలేదా?

కుడితిపాళెం పట్టాల పంపకం

ఇందుకూరుపేట మండలం కుడితిపాళెంలో 60 మంది హరిజనులకు ఎమ్మెల్యే శ్రీ సి వి. శేషారెడ్డి ఇంటిస్థలం పట్టాలు పంచారు. మండలాధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులందర్నీ పిలిపించి రేషన్‌కార్డుల విజ్ఞప్తులు సమర్పించి, వివాదంలోపడిన కార్డులన్నింటినీ పునరుద్ధరించారు.

గూడూరు సత్యసాయి ఆరాధనోత్సవాలు

గూడూరులో సత్యసాయి ఆరాధనోత్సవాల సందర్భంగా సాయిబాబా దివ్యజ్ఞాన

—కొరవ 10 వ పేజీలో

పెండ్లిండ్లు

రోగనిదానంలో ప్రతిష్ఠాకరమైన సంస్థగా కీర్తిగడించిన బెంగుళూరు 'మెడనోవా' జనరల్ మేనేజర్ శ్రీ సి రాధాకృష్ణారెడ్డి కుమార్తె అనిత; వి. ఆర్. హైస్కూలు హెడ్మాస్టరు, వ్యక్తిగా సౌమ్యుడు, ఉపాధ్యాయుడుగా ఉత్తముడు, స్కూలు పాలకుడుగా సమర్థుడు అయిన శ్రీ బి నరసింహారెడ్డి కుమారుడు వెంకటరమణారెడ్డి యం.టెక్. పరిణయం ఆగస్టు 8 తేది నెల్లూరు టిటిడిలో వైభవంగా జరిగింది.

* * *

వి.ప్ర.స. హైస్కూలు రిటైర్డ్ హెడ్మాష్టరు శ్రీ ఆమంచర్ల ఆదినారాయణరావు కుమారుడు మల్లికార్జునరావు, బి.టెక్; జయంపు హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ చేజర్ల వెంకటరమణరావు కుమార్తె డాక్టర్ అనసూయాదేవి, యం బి బి.యస్. వివాహం 8 తేది నెల్లూరు శిఖరంవారి వీధి, ఆర్యవైశ్య కల్యాణ సత్రంలో జరిగింది

* * *

స్వర్గీయ కె. వి. ఆర్ కనిష్ఠపుత్రుడు, ఎన్నికల సమయంలో తప్ప రాజకీయ వాసనలేని సహృదయుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి తమ్ముడు దయాకరరెడ్డి; స్వర్గీయ కటికేటి సుబ్బరామరెడ్డిగారి తనయ రాధారాణి వివాహం 10 తేది నెల్లూరు టౌనుహాలులో జరిగింది.

* * *

కావలి - శ్రీ రేతిరెడ్డి దశరథరామరెడ్డి అమ్మాయి వాణి; మైపాడు శ్రీ తిక్కవరపు సుబ్బరామరెడ్డిగారి కుమారుడు రామగోపాలరెడ్డి వివాహం 11 తేది కావలి విశ్వోదయ ఆవరణలో అపూర్వ సమ్మర్దంగా, కోలాహలంగా జరిగింది.

జగదునాలిరామంలో మొదలిలాడు శాసనసభ్యుడు శ్రీ కటికి యానాదిరెడ్డి కాక ఇంకా ఇతర రాజకీయవాదులతోపాటు నలుగురు మంత్రులుకూడా-జనార్దనరెడ్డి, చెంగారెడ్డి, దివాకరరెడ్డి, రవీంద్రనాథ్ చౌదరి-హాజరైనారు. పెండ్లి పత్రిక త్రివర్ణ ముద్రాంకితం కావడం కాంగ్రెసు పెళ్ళి అనడానికి నిదర్శనమేమో!

* * *

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం బయొలాజికల్ — ఎర్త్‌సైన్సెస్ స్కూలు డీన్ ప్రొఫెసర్ ఆర్. రామమూర్తి యఫ్. యన్. ఏ తనయ, అంటే రిటైర్డ్ డిప్యూటీ కలెక్టరు శ్రీ రాళ్ళపల్లి రామకృష్ణయ్య మనుమరాలు పద్మత రోహిణి; విజయవాడ యస్.ఆర్.ఆర్. సి.వి ఆర్;

—కొరవ 10 వ పేజీలో

నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

కోర్టుల పేచీలో కాలువల నీళ్ళు

బిక్కవోలు, పాపర్ సాహెబ్, కృష్ణా పట్నం కాలువలకు కలెక్టరు ప్రకటించిన ప్రకారం 30 తేదీ నీళ్ళు వదలడం కుదర లేదు. పూడికపనులు సక్రమంగా జరగ కుండానే రైతులు కమ్యూనిస్టు పోరంలో; వరదేయడానికి ప్యానెల్ పొరిగించాలని కాంట్రాక్టర్లు హైకోర్టులో కేసులువేసివున్నా రా అంగా అధికారులు విస్మయాయలైపోయారు. హైకోర్టు కాంట్రాక్టర్లకు 10 తేదీ వరకు గడువు యిచ్చింది. ఇటుగారు ఎస్. ఇ. గారు కాంట్రాక్టర్లను ఒప్పించి కేసు ఉపసంహరించే ప్రయత్నంలో వున్నారు. అది సఫలీకృతమైతే రెండు మూడురోజుల్లో నీళ్లువదులుతారట; లేకుంటే 10 తేదివరకు ఆగవలసిందే.

ఇదేమి పిచ్చి?

పిచ్చి రాళ్లపిచ్చి అందామా! అసూయా ద్వేషాలతోకూడిన పోటీపిచ్చి అందామా — పిచ్చి ఏదైనా పరమ అసహ్యంగా వుంది. మంత్రులు కోసం ప్రారంభోత్సవాలా, ప్రారంభోత్సవాల కోసం మంత్రులా అనే ప్రశ్నకూడా ఉదయిస్తున్నది. ప్రారం భోత్సవాల ప్రహసనంతో మధ్యలో అది కార్లు నలిగిపోతున్నారు, అవమానపాలవుతున్నారు.

ఇటువంటి ప్రారంభోత్సవ ప్రహసనాల్లో ఒకటి 26 తేదీ రోడ్లుభవనాల శాఖామాత్యులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారిచే జరిప బడిన గూడూరు దక్షిణ మంచి నీటి పథక ప్రారంభోత్సవం. గూడూరంటే మంత్రు లిద్దరి స్పర్ధలకు కేంద్రం. కాంగ్రెస్‌లోనే గ్రూపురాజకీయాలైతే మామూలేగదా అను కోవచ్చు. కాని కాంగ్రెస్‌వారికి జనార్దన రెడ్డి ప్రాతినిధ్యంవహిస్తుండగా, కాంగ్రెస్ మంత్రియైన శ్రీనివాసులురెడ్డిని తెలుగు దేశీయులు ఆప్తుడుగా పరిగణించడమే విడ్డూరం. 26 తేది జరిగిన ప్రారంభో త్సవం ఈ పరిస్థితికి అద్దం పట్టింది. ఈ సభకు అధ్యక్షతవహించవలసిన మునిసిపల్ ఛేర్‌పర్సన్ శ్రీమతి పద్మావతి తాను ప్రక్కకుతొలగి, జిప్రప. ఛేర్మన్ శ్రీ బేగా నారసింహారెడ్డిని అధ్యక్షింప జేసింది; వేదికమీద ఆసీనులైన వారందరూ తెలుగు దేశం వారేనట; ఐదుమంది తె. దే కౌన్సి లర్లు మాత్రం హాజరైనారట కాంగ్రెస్ కౌన్సిలర్లు, స్థానిక శాసనసభ్యుడు గైర్ హాజరు!

ఈ రాజకీయాలను పడితేద్దాం దిఇర్యా యదు పని ఇంకా పూర్తికాలేదు; మంత్రి గారు ప్రారంభోత్సవం చేసిన రోజుకూడా కొన్ని వార్డులలో టాంకరుతో నీరు సర ఫరా చేశారు; ట్యాప్‌ల లో నీటిబిందువులో మార్పులేదు. అటువంటి అసంపూర్ణమైన పథకానికి ప్రారంభోత్సవం ఏమిటి? పబ్లిక్ హెల్త్ అధికార్లు మాత్రం పరువు పోయే ఇటువంటిపని ఎట్లాచేశారు? విచా రించగా తేలిందేమిటంటే కౌన్సిల్‌లో మెజా రిటీ సభ్యులు జనార్దనరెడ్డి అనుకూలురు కాబట్టి ఆయనచేత ప్రారంభోత్సవం చేయిస్తారేమోననే అసూయతో అధికార్ల మీద ఆగ్రహం వెళ్ళగ్రక్కి శ్రీనివాసులు రెడ్డి దీన్ని ఏర్పాటు చేయించుకున్నారని అంటారు. రాయన్నా మిగులుతుందని అయన ఊత్తికేవడంలో తప్పులేదు; కాని అధికార్లు ఇటువంటి అపభ్రంశపుపనులకు ఎట్లాఒప్పుకుంటారు? ఒక్క గూడూరు ప్రారంభోత్సవమేకాదు, ఒక్క శ్రీనివా సులురెడ్డిగారికి సంబంధించేకాదు, ఏపనైనా పూర్తి కాకుండా ప్రారంభోత్సవమనేది చేయదగినపనికాదు. మంత్రులకోసం ప్రారంభోత్సవాలు కాకుండా, ప్రారం భోత్సవాల కోసం మంత్రులనే విధానాన్ని అనుసరించండి బాగుంటుంది!

గూడూరు మంచినీటి పథకానికి 69 లక్షలు ఖర్చయిందట. ఆ పనులు చూసిన వారు, చూస్తున్నవారు ఈ మొత్తంలో గుటకాయస్వాహా ఎంత అని ప్రశ్నిస్తు న్నారు; పనులు అంత అధ్వాన్నంగా వున్నాయట. అడిగేదెవరు? విచారణ జరిపేదెవరు?



అమెరికాలో మన టి. వి. కృష్ణారెడ్డి నిర్మిస్తున్న సోపోపాన్ ఫ్యాక్టరీ సందర్శిస్తున్న ఎల్. జనార్దనరెడ్డి, శ్రీమతి రాజ్యలక్ష్మి, టి. వి. కె, అమెరికా అధికారులు.

ఎం. ఎస్. రెడ్డికి కోర్టునోటీసు

చలనచిత్రమండలి అధ్యక్షుడు, నెల్లూ రీయుడు శ్రీ ఎం. ఎస్‌రెడ్డికి గూడూరు మేజిస్ట్రేట్, తన కోర్టులో హాజరుకావల సిందిగా నోటీసు జారీచేశారు. ఆయన ఇటీ వలి చిత్రం 'అంకుశం'లో జాతీయ జెండాను అవమానించే సన్నివేశాలున్నా యని గూడూరు పౌరులుకొందరు నిర్మాత, దర్శకుడు, సమర్పకులకు రిజిస్టరు నోటీసు లిచ్చారు; వాటికి వారినుండి జవాబు రాక పోయేసరికి హైకోర్టులోరిట్‌పిటిషన్‌దాఖలు చేశారు. అయినా వారు తమ చిత్రప్రద ర్శనను కొనసాగించడంతో 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్ టు నేషనల్ ఆనర్ ఆక్ట్ 1971' చట్టంక్రింద మొట్టమొదటిసారిగా గూడూరు మేజిస్ట్రేటు కోర్టులో కేసు దాఖలుచేశారు దీనిపై 7 తేది విచారణ జరుగుతుంది. ఎమ్మెస్ రెడ్డితో పాటు ఆయన కుమారుడు శ్యామ్‌ప్రసాదరెడ్డి, దర్శకుడు కోడి రామకృష్ణలుకూడా ఆ రోజు కోర్టుకు హాజరుకావాలని మేజిస్ట్రేట్ ఆదేశం.

జాతీయజెండాకు అవమానం జరిగిందని తమకు తెలిసినప్పుడే తప్పు సవరించుకొని వుండకూడదా?

రిజర్వేషన్ల కార్చిచ్చు

రిజర్వేషన్ల కార్చిచ్చు నెల్లూరుకూ ప్రవేశించింది. జావాపు జిల్లా అంతటా విద్యార్థిలోకం ఈ ఆందోళనకు సమకడు తున్నది. అనంతసాగరం, ఉదయగిరి వంటి మారుమూల ప్రాంతాలలో కూడా పిల్లకాయలు వీధుల్లోకివస్తున్నారు. మండల కమీషన్ నివేదిక అమలైతే తమభవిష్యత్తు అంధకారబంధురమౌతుందన్న భయం వీరిలో కానవస్తున్నది.

దేవీలాల్ దాడినుంచి తన పదవిని రక్షించుకోవడానికి వి పి సింగ్ దేశాన్నే కులదావాగ్నికి బలిచేస్తాడా అన్న సందేహం కల్గుతూంది!

వి ఆర్. కాలేజికి స్పెషల్ ఆఫీసర్

వి ఆర్ కాలేజిలో శ్రీ రామసుబ్రహ్మణ్యం పెత్తనాన్ని లీగలైజ్ చేశారు ఆనం భక్తవత్సలురెడ్డిగారు. ఇంతకాలం లెక్చరర్‌గా జీతంతీసుకుంటూ రాజ్యాంగేతర అధికారం చలాయించే వారాయన; ఇక నుంచి 'స్పెషల్ ఆఫీసర్' హోదాలో చట్టబద్ధంగా సర్వాధికార మనుభవిస్తారు. లెక్చరర్‌గా రామసుబ్రహ్మణ్యం ఈనెలా ఖరుకు రిటైర్ కానుండడంతో హమ్మయ్య అని ఊపిరి పీల్చుకోవాలనుకుంటుంటే లెక్చరర్లు, సిబ్బంది ఇప్పుడు కక్కాలేక మింగాలేక తల్లడిల్లిపోతున్నారు. మొసలినోట్లో చిక్కిన గజేంద్రుడిమాది రుంది వారిపరిస్థితి మోక్షం కల్పించే విష్ణు భగవానుడెక్కడున్నాడో మరి!

అయినా పంతులుగారిని చూస్తే అంత లావు భక్తవత్సలురెడ్డి పిల్లిగా మారిపోవ డానికి కారణమేముంటాయి? ఏ చిలుకలో ఎవరి ప్రాణముందో ఎవరు చెప్పగలరు తెండి!

ఆర్టీసీపై స్త్రీల ఫిర్యాదు

ఆర్టీసిబస్సులో మహిళలకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించే విషయంలో సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని మహిళా ప్రగతి వేదిక సభ్యు

— కొరవ 7 వ పేజీలో



మండపాలవీధిలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం; ఈఏడాది టౌనులో జిల్లా అతి పెద్ద విగ్రహం ఇదే; ఫొటో- పత్తి రవీంద్రబాబు.

నెల్లూరుముచ్చట్లు

(8వ పేజీ తరువాయి)

వాళ్ళు శ్రీమతి టి. సూర్యకళ, శ్రీమతి జి. మనోజమ్మ వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు జిల్లాజడ్జి శ్రీ వీరరాఘవరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. పొదలకూరు మండలం రాపూరు నుంచి బస్‌లో వస్తున్న శ్రీమతి సీత అనే ఉపాధ్యాయిని సీటు విషయంలో తనకు జరిగిన అవమానంపై ఫోరంలో కేసు దాఖలుచేసిన సందర్భంగా, వారీ వినతి పత్రం సమర్పించారు.

ట్రాఫిక్ పోలీసూ!

నెల్లూరు సౌత్ బ్రిడ్జికి పడమర మొగదల, నాలుగుకోర్ల కూడలివద్ద ఒక చిన్న బస్టాండు కొత్తగా వెలసింది. ముత్తుకూరు వైపు పోయే బస్సులన్నీ అక్కడ ఆగుతాయి. దానివల్ల పంట్ల అంగళ్ళు, ప్రయాణీకుల వెయిటింగులతో రోడ్డు సందు లేదు. జాతీయ రహదారినుండి మళ్ళింపు మార్గంగా రామలింగాపురంగుండా వచ్చే లారీల సముదాయం నాలుగువైపుల నుండి వచ్చిపోయే ఇతరవాహనాలు, వీటన్నిటితో ఆ కూడలి - చీమ దూరేనుకూడా సందులేకుండా ప్రమాదాలకు ఆస్పదంగా వుంది.

నెల్లూరు ట్రాఫిక్ పోలీసుగారూ! ఏనాడైనా ఆ ప్రదేశం మొహం చూశారా? దేనిక్రిందైనా పడి ఎవరైనా చస్తేగాని మీకు తెలిసేది అంటారా? ఆ మినీ బస్టాండును దాటిరేవు బొడ్డుకైనా మార్చి, ఆ కూడలిని రద్దీనుండి నివృత్తంచేయాలి!

మరణం

అర్థ అంగ అదృష్ట ఐక్య సంపదకు ప్రతీకయైన గునుపాటి సోదరులలో జ్యేష్ఠుడు, శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి అన్న; పారిశ్రామికుడుగా తన దక్షతను అమెరికాకు కూడా విస్తరింపజేసుకున్న శ్రీ టి. వి. కృష్ణారెడ్డి తండ్రి అయిన శ్రీ గునుపాటి సుబ్బరామరెడ్డి (78) దీర్ఘకాలపు అస్వస్థతతో 26 తేదీ రాత్రి కొత్తూరులో కన్నుమూశారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు, వరకొంతు నుండి మనుమలు మనుమరాండ్రు వున్నారు.

శ్రీ సుబ్బరామరెడ్డి కొత్తూరు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా మూడు దశాబ్దాలు; ఇందుకూరుపేట పంచాయతీ సమితి అధ్యక్ష పదవిని నుండి వరుసగా మూడు టరములు కాలేజి ఉపాధ్యక్షుడుగా; ఇందుకూరుపేట రూరల్ బ్యాంకు అధ్యక్షుడుగా; ఇందుకూరుపేట మాగుంట కోటా రెడ్డి హైస్కూలు కరస్పాండెంటుగా ఆగ్రామాభివృద్ధికి బహుముఖంగా సేవచేశారు.

కొత్తూరు ప్రాథమికోన్నత పాఠశాలం లవనానికి శ్రీ సుబ్బరామరెడ్డి దాత అయ్యారు; దాన్ని హైస్కూలు గావించుటకు కూడా విరాళం చెల్లించివున్నారని తెలిసింది. సంపన్నులైనా సామాన్యప్రజలకు కూడా అందుబాటుగా వుండుంటివ వివాదరహితుడు శ్రీ సుబ్బరామరెడ్డి. తీవ్ర అస్వస్థతలో కూడా స్వగ్రామంమీద మమకారంతో హైదరాబాదు నుండి 22 తేదీ కొత్తూరుకు వచ్చారు.

సుబ్బరామరెడ్డి సోదరీ సోదరులకు, సంతానానికి మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము.

నీటిమట్టం

సోమశిల రిజర్వాయరు 4.65 టి.యం.సి. (22-8-90)

క్రిందకు విడుదల 891 క్యూసెక్కులు

కలిగిరి రిజర్వాయరు	14 . 7 అ.
సర్వేపల్లి ,,	4 . 8 అ.
నెల్లూరు చెరువు	18 . 0 అ.

సోమశిల నుండి క్రిందకు నీరు వదిలారనేగాని అవి కొసవరకూ రాలేదు సరిగదా కలిగిరి రిజర్వాయరుకుకూడా చేరినట్లులేదు. ఆ రిజర్వాయరు నీటి మట్టం గతవారం కంటే తగ్గిపోవడమే దీనికి నిదర్శనం. నెల్లూరు చెరువు లెవలూ అంతే.

నెల్లూరు బజారు

మొలగొలుకు 9672	2000.00
,, 9674	2200.00
ఐ ఆర్ 20	1850.00
సన్నాలు	1850.00
మొలగొలుకు బియ్యం 70 కి	800.00
బంగారు సవర (8 గ్రా)	2600.00
వెండి (10 గ్రా)	70.00

★

చెన్నారెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

పి సి సి. పీఠానికి నాదెండ్లను బలపరుస్తారని వారు చెప్పుకుంటున్నారు. నాదెండ్లకు పి.సి.సి. పీఠం ఇవ్వడంద్వారా రాష్ట్రంలో బలమైన మరొకవర్గానికికూడా ప్రాతినిధ్యం కల్పించినట్లవుతుందని, అలాగే తెలుగుదేశం అధినేత శ్రీ రామారావును రాజకీయంగా దెబ్బతీయవచ్చని నాదెండ్ల మద్దతుదారులు ప్రచారం చేస్తున్నారు. కాగా

ఈరోజూ చెన్నారెడ్డికి ఇంటర్వ్యూ ఇవ్వలేదు!

ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారికి ఈరోజూ (31తేది) రాజీవ్‌గాంధీతో ఇంటర్వ్యూ లభించలేదు. హెచ్ కె ఎల్ భగత్‌మాత్రం రాజీవ్‌తో మన రాష్ట్ర వ్యవహారాలపై చర్చ జరపుతారట

పొమ్మనకుండా పొగ పెట్టినట్లుంది- చెన్నారెడ్డిగారిపట్ల ఢిల్లీ నాయకుల వైఖరి

చెన్నారెడ్డిని వ్యతిరేకిస్తున్న పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఎస్. రాజశేఖర రెడ్డి, ఆయనవర్గ శాసనసభ్యులు ఢిల్లీకి చేరుకున్నారు. వై. ఎస్. వర్గమాదపతుడు ఉదయగిరి ఎమ్మెల్యే శ్రీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి కూడా ఢిల్లీలో మకాంవేసివున్నారు. వై ఎస్ ను నాయకత్వం కట్టబెట్టాలన్నది వారి వాదన. నాయకత్వం మారదిపక్షంలో తమ వర్గీయులకు కూడా మంత్రిపదవులు, వివతం చేయాలని వీరు అధిష్టాన వర్గంపై ఒత్తిడి తేవచ్చని అంటున్నారు.

జనవాణి

(8వ పేజీ తరువాయి)

సీసామార్పు, సిరాఒకటే

ఆమధ్య జాతీయ దినపత్రికలో సింహపురి, సంగుండు, పినాకినీతీరం, నెల్లూరు ముచ్చట్లు అనే శీర్షికలక్రింద ప్రచురింపబడుతున్నవార్తల్లో విశేషాల పేర్లు తప్ప తారతమ్యం ఏమీ కన్పించడంలేదు. సీసామార్పుతప్ప, అన్నిట్లోనూ అదే సిరా!

నెల్లూరు — టి. ప్రసన్నకుమార్

కృతజ్ఞతలు

గతసంవత్సరం పొదలకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ నర్సు-నాకు గర్భపరీక్ష చేయడంలో చూపిన దురుసుతనంవల్ల, నాకు అన్యాయం జరిగిన విషయం మీరువార్తగాప్రచురించిన ఫలితంగానెల్లూరు డి ఎం అండ్ హెచ్ ఒ డాక్టర్ పి వి కృష్ణారెడ్డి 28 తేది పొదలకూరు వచ్చి విచారణ జరిపి నా ఫిర్యాదు నిజమని ధృవీకరించి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విచారణకు నన్ను హాజరుకానివ్వకుండుటకు కొంతమంది విశ్వప్రయత్నంచేసినా-వారిని ఎదిరించి విచారణకు హాజరైనాను. నాకు జరిగిన అన్యాయాన్ని నిర్భయంగా ప్రచురించిన మీకు నా కృతజ్ఞతలు.

—బిరదవోలు పెంచలమ్మ అమ్మవారిపాళెం

గూడూరు డిస్ట్రిక్ట్ కోర్టులో

O. P. No. 4 of 1990

1) Anthoney Michael Bennette
23/26, A C Nagar,
Nellore.
2) Dennis Rustic Bennette (Died)
3) Timmiri Ranemma
Near flour mill, Balaji Nagar, Nellore
4) B. Premalatha
5) N. Sujatha
6) B. Ahalya
L.R 's of 2nd Petitioner
23/26, A C Nagar,
Nellore -పిటిషనర్లు

- జనరల్ నోటీసు -

లేట్ మిసెస్ అన్నమ్మ బెన్నెట్‌కు 1.11.1985 నుండి 28.4.1989 తేది వరకు ఆమెకు సైదాపురంలో ... హెల్త్ సెంటర్ వారి వద్దనుండి రావలసిన ... రూ. 12,620/- లు సదరు అన్నమ్మ బెన్నెట్ చనిపోయినందున ఆమె కుమారుడు 1, 2, పిటిషనర్లు కుమార్తె 3వ పిటిషనరు, లేట్ డెన్నిస్ రస్టిక్ బెన్నెట్ (2వ పిటిషనరు) వారసులు 4, 5, 6 పిటిషనర్లు, సదరు అన్నమ్మ బెన్నెట్‌కు వారసులైనందున సదరు బాకీగల మొత్తము పిటిషనర్లకు చెందవలెనని, వారసు సర్టిఫికేటు ఇప్పించవలసినదని కోరుతూ ఈ పిటీషను దాఖలు చేసియున్నందున యెవరికైనను అభ్యంతరమున్నచో 10.9.90 తేది పై కోర్టువారి యెదుట హాజరై తెలుపవచ్చును. లేనిచో పై విషయం ఏకపక్షముగా తీర్మానించబడును.

-బి. వి. రామకృష్ణ
పిటిషనర్ల ప్లీడరు

శివారెడ్డి పద్యాలు

వైవై గణాధిప

పిచుక్షనాకొ ఎప్పుడు కొంగినాకొ
అతివ్రతమైంది అర్థమైయ్యి
కాంది సీరత్ర కలగారగంపైంది
ఎవరు నీకుసాటి ఏదరం!

ఏకదంతు దర్ప సీకొంయ్య తెల్లనుం
మాడిపత్రి తులసి మల్లెపూలు
వరలేక విక్యతవి. గణాధిప! వేయి
వందనాలు యిదిగో అందుకోండి!

పెళ్లిమీద పెళ్లి

పెళ్ళిమీద పెళ్ళి యెల్లాగు వ్రాయాలి
పుత్రుదైంది నంది వున్న మటుకు
[illegible] పుట్టుక్రొత్త సాహిత్యమ్ము
ఎక్కడుంది కవిని ఏదెరు!

పల్లెటూరి కవికి పెళ్ళిళ్ళ ఖర్చులు
లంపకంది రాదు ఆదరణము

అవధానవర్ని యాచెంచ చేసేది
జాతిసీర్ప దిదను ఖర్చురవ్వ!

కోవూరు పెళ్ళి

దరువుసామంత, సౌకర్యమాపుంది
పర్యవార్థిపుంది, ప్రతిదివుంది
జాపిదివిసున్నంది, జామాకే వైభవా
కమ్మ మనము, ఏమి కమ్మదనము!

గొలగమూరు సన్మానము

ఎమ్మెల్యే జే. కె. రెడ్డికి
సమ్మతి చేసిదివిండు గౌరవసత్కా-
రమ్ముంది గొలగమూర్లో!
రమ్మన్నా జే. కె. నన్ను రావద్దన్నా!

సత్యసాయిబాబా

సత్యసాయిబాబాస్వామి మహాత్మ్యమ్ము
అలరిస్తువున్న అరపదరవ,
యీ మహత్తు కాంచేట్లురివర్సింది
నమ్ముకుంటె నరుడె నారాయణుడు!

పినాకినీతీరం

(2వ పేజి తరువాయి)

లౌకిక ఆలయంబేనే ప్రజలందరగా. నీవు ఇంటింటికి ప్రసాదాలు పంపకం చేయిపావా ఆయ్యేపనిదెదగాక్తే పెద్దమనిషివనిభయపడి ఏమిఅడగలేక అడిగినఅగివోరుంటే ఏది లేదిలి విల్పంభించి పోవడం భావ్యమా!

అదిసరేస్వామీ, నీకు రాజకీయ ఆలోచన ఏమైనా వుందావేమి యువకుల నంది దిని కూడగడుతున్నావే, అసలు నీది ఏ పార్టీ—కాంగ్రెసా? కమ్యూనిస్టా? తెలుగుదేశమా? బి జె పి. యా? ఇవేమీ కాకుంటే ర్యాడికల్ విద్యార్థి సంఘమా? పీటిలో ఏ పార్టీ కాకుంటే, సొంత పార్టీ పెట్టుకోవాలనే వుద్దేశ్యం ఏదైనా మనసులో వుందా? వున్నట్లే ఎనుమానించాల్సి వస్తోంది ఇది వరకు నీ శిష్యగణమంతా పిల్లమూక. ఇళ్ళలో అరటిపిల్లలు మామిడాకులు మొగిలి పువ్వులతో అలంకృతమైన పాల వెల్లి క్రింద ఆ సనవై కుడుములు వుండ్రాళ్ళు ఆరగిస్తూ గడపదాటని మని షివి. ఇప్పుడు వీధులలోబడి యువకులను పోగుచేసుకుంటున్నావంటే పనిలేక అనుకోగలమా! ఓటు అర్హత వద్దెనిమిదేళ్ళకు తగ్గించిన తర్వాత నీకు ఆ ఆర తొలచినట్లుంది. యువకులను మాయచేసి, నీవాదిని చేసుకొని. రాజకీయాలలో ప్రవేశించి, అధికారం దుచిచూద్దామనే ఆశ కల్గినట్లుంది! లేకుంటే నీకట్ల యువకులంతా వేలంవెర్రి ఎందుకు? ఇప్పుడు నిన్ను మోస్తున్న యువకులంతా ఎన్నిక సమయం వచ్చేసరికి నీతోటి వుంటారో, నట్టేటముంచి పోతారోగాని. నీ ఎతుగడ మాత్రం ప్రమాదమైంది స్వామీ!

ఎందుకైనా మంచిది. మధ్యంతర ఎన్నికలొస్తాయంటున్నారు; పార్టీపేరు ఎన్నికల ప్రణాళిక ప్రకటించి ప్రచారానికి దిగు. ప్రచారవిధం తెలియదంటావా. శ్రీ అర్కవర్ధ నాలుగురోజులు ట్రెయినింగ్ ఇస్తారు!

గణపతిగారూ; ముఖ్యవిషయం ఒకటి ప్రస్తావించడానికి మరచాను. మొన్న నీకు దణ్ణం పెట్టుకున్న నాయకులు తాము కోరుకున్న కోర్కెలను గూర్చి చెప్పినవిన యాలు పత్రికలలో చదివావుగదూ? వీరు నీ విషయంలోనూ అబద్ధాలు చెప్పారు; నిన్ను దుర్వినియోగ పరుస్తూ చిన్నబుచ్చుకున్నారు! మంత్రిత్వం పోకుండాలని, మధ్యంతర ఎన్నికలొచ్చి పార్లమెంట్ మెంబరైనా కావాలని, కోట్ల ఆదాయం వచ్చే కాంట్రాక్టైనా ప్రసాదించమని, కార్పొరేషన్ ఏదైనా దయచేయవలసిందని ప్రార్థనలు జరిపివుంటారు పెద్దమనుషులైన ఈ భక్తులు! వీరు పత్రికలకిచ్చిన బుకాయింపు పలుకులు గాని, నిన్ను బోల్తాకొట్టించగలరా స్వామీ? మునిసిపల్ ఛైర్మన్ రమేష్‌రెడ్డిదే నిజమైన ప్రార్థనగా కనపడుతుంది. రామారావు అధికారానికివస్తే తన మాటకు అధారిటీ పెరుగుతుంది. అందువల్ల ఆయన 'పెద్దాయన' అధికారంలోకి రావాలని నిన్ను వేడుకొన్నాడంటే నమ్మవచ్చు!

మాటవరసకు అన్నానుగాని నీవు రాజకీయాలలో చేరినా ఈ విధంగా 'హిపోక్రసీ' కావలసిందే!

[signature]

పంచాంగం

ఉపాకర్మ వ్రతము

4 తేది మంగళవారము నూతనముగ ఉపనయనమైనవారికి ఉపాకర్మ వ్రతము.

మహాలయపక్షం

5 తేది బుధవారము మహాలయపక్ష ప్రారంభము. పితృదినములుగావున శుభకర్మలన్నియు నిషేధము.

సెప్టెంబర్ నెల

భాద్రపదమాసం.

1 శని ద్వాదశి పూర్తిగ
2 ఆది ద్వాదశి ఉ. 6-50 గం. వ.
3 సోమ త్రయోదశి ఉ. 7-50 ,,
4 మంగళ చతుర్దశి ఉ. 7-25 ,,
5 బుధ పూర్ణిమ ఉ. 7-00 ,,
6 గురు పాడ్యమి ఉ. 6-10 ,,
తరువాత విదియ పూర్తిగ
7 శుక్ర తృతీయ రా. 8-10 ,,

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రూ. 75-00
ఆరు నెలలకు	రూ. 40-00
విడి ప్రతి	రూ. 1-500

లారీ గజేంద్రం

దుగ్గిరెడ్డి వేంకటరమణయ్య

మట్టి గుట్టల - నిరుపాలు విడుతున్న కల
కవి గింజపుతో - తమన్ను హృదయాన్ని
ఊటాడుతూ - రహదారి గుంటల రసమయం చేసింది
అణగి లేసే ఉరలి మంటలు
ఆదిపోతూ వెలిగే మెర్క్యురీ లైట్లు
చిరు చీకటి దాగుడుమూత లాడుతున్నాయి
'కార్లు' 'కరియలు' వెంటరా ఈ సమయంలో
లారీ గజేంద్ర విలాసగమనంతో
గుంటలలో నాకర్షించబడి - త్రుళ్ళుతూ
మూల్గుతూ - గెంతుతూ - రణగొణ ధ్వనులతో
పథికుల పరికిస్తేసిసూ - జారిలే స్తుతింపబడుతూ
రహదారి ప్రక్కన - గుడిసె ముద్దుగుమ్మపై వ్రాలింది
ఈ బహిరంగ ప్రణయోన్మాద మోర్వని
గుడిసెతల్లి - ఆరాట్సి - జర్జరిత వస్త్రోద్భవనా
దేహయష్టి - వికీర్ణపలిత మూర్ధజ
దారిద్ర్యాగ్ని దగ్ధం చేసిన కారకట్టు శృంగారపు
కట్టతో సుడిగాలిలా వచ్చి - పొగాకు తుంపురంతో
బూతుల అష్టోత్తరశతం పఠించింది
ఆరత నిష్ఠుర వాక్ శూలంతో
లారీ గజేంద్రం ఉబ్బి తబ్బిబ్బై
పౌరుష రుంవేస్తూ జారిపడ్డది
మయసభలో కురుపతి మాదిరి-
రాజగోపాలుని రమ్యాంగణ రహదారి హ్రదంలో
పడి బురద మొసలినోట్లో చిక్కిపోయింది
తప్పుల కలవాటుపడి తప్పుల ఊబిలో
కూరుకుపోయే జీవిలా గిలగిలలాడింది
పంపలం ఆర్చింది
'డీజల్' తపోగ్నిజ్వాల తీర్థించలేదు
కర్మ పరిపక్వం చెందలేదు కదా!
వెనుక నిల్చి సహ్య సకేటలు 'కార్లు' లారీలు
ఉత్సాహపరుస్తూ చేసిన హారన్ మ్రోతలు నిష్ఫలం
ప్రజాలక్ష్మి పరిష్వంగ రసైకలోలుడు;
ప్రభుత్వ విష్ణుదేవుడు; గజేంద్ర
రక్షణకై, విశ్వ సుదర్శనానికై
వియత్తలం చూస్తున్నాడు తన్మయత్వంతో

ఎన్నాళ్ళో కెన్నాళ్ళకు... బాపు-రమణల చిత్రం!

బాపు రమణలు రాజశ్యామలానికి ''పెళ్ళి పుస్తకం'' అనే చిత్రాన్ని రూపొందించ నున్నారు. 'సమగ్ర ఆంధ్ర సాహిత్య చరిత్ర' రచనతో తీరుబడిలేని ఆరుద్ర అనేక్య తర్వాత ఈ చిత్రానికి పాటలు వ్రాస్తున్నారు. ఇందులో రాజేంద్రప్రసాద్, దివ్యవాణి, సుధాకర్, సింధూజ, గుమ్మడి, రావికొండలరావు, సాక్షి రంగారావు, సంగీత, రాధాకుమారి పాత్ర ధారులు. కథామూలం: రావికొండలరావు, సంగీతం: కె.వి. మహాదేవన్, స్క్రీన్‌ప్లే, మాటలు, నిర్మాత: ముళ్ళపూడి వెంకట రమణ. దర్శకత్వం: బాపు.

తార పునర్వివాహం

సంగీత దర్శకుడు ఎం. ఎస్. విశ్వనాథం కొడుకు గోపీకృష్ణ నుంచి విడి పోయిన నటి సుజాత, విడాకులుపొందిన రోజే మహాలింగం అనే ఇంజనీర్ పారిశ్రామికవేత్తను శాస్త్రోక్తంగా వివాహమాడింది. ఈయన ఇదివరకే వివాహితుడు. దీర్ఘకాలం తండ్రికూడా, సుజాత ఒక అమ్మాయికి తల్లి. వీరిద్దరి పునర్వివాహం సుఖవంతంగా వుండగలదని ఆశిద్దాం.

బాలచంద్రుడు సెప్టెంబరులో

మహేష్‌బాబు కథానాయకుడుగానటించే తొలిచిత్రం ''బాలచంద్రుడు'' సెప్టెం బరులో విడుదలవుతుంది. ఇంకా చంద్రమోహన్, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రామిరెడ్డి, శరత్‌కుమార్, గీత, రాజా, శ్రీలత, ఆనంద్, రాజనేని రాజేశ్వరి, దిస్కో శాంతి ఈ చిత్రంలో నటించారు.

నెల్లూరీయుడు గోపీనాథ్ చిత్రం

హీరో సురేష్ తండ్రి, ప్రముఖ కళా దర్శకత్వరత్నం ఎం.ఎస్.గోపీనాథ్

మద్రాసు సినిమా వార్తలు

గతంలో స్వీయ దర్శకత్వంలో కొన్ని చిత్రాలు నిర్మించారు. ఇటీవల ఈయన ''యువతరం'' అనే చిత్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈయనతోపాటు సురేష్, చంద్రమోహన్ శ్రీలత, అరుణ, జానకి, ఆయేషా, ఫణి, డాక్టర్ ప్రభాకరరెడ్డి, నాగేంద్ర, మాగంటి సుధాకర్, మదన్‌మోహన్ నటి స్తున్నారు. నిర్మాత: రాజేశ్వరమ్మ కథ, దర్శకత్వం ఎం. ఎస్. గోపీనాథ్.

మరో నటుడి సొంత చిత్రం

రోజారమణి, చక్రపాణి దంపతులు కుమారుడు అక్షయ్ (విలిప్స్) అనే సంస్థను నెలకొల్పి, ఆగస్టు 16వ తారీఖున చిత్రానికి అంకురార్పణచేశారు. రాజాలో తర్వాత కల్యాణచక్రవర్తి అవకాశం వచ్చిన చిత్రమిది. ఇందులో ఇంకా వినోద్ కుమార్, సుధాకర్, వేణు, బాబూమోహన్, సాయికుమార్, పంతారయి, జాంబాన్సారావు; గెస్టుగా రావుగోపాలరావు, రాజనాల

—తరువాత 11వ పేజీలో



నెల్లూరీయుల ''అగ్నిసాక్షి'' చిత్రంలో శాంతిలత

బెన్‌హర్‌ను మించిన సినిమా ఈనాటికిరాలేదు!

మనదేశంలో మహాభారతం, రామాయణం ఆధారంగా ఎన్నోసినిమాలు తయారయ్యాయి. అలాగే హాలీవుడ్‌లో ''బైబిల్'' ఆధారంగా ఎన్నోసినిమాలు నిర్మించబడ్డాయి. వీటన్నిట్లో ప్రత్యేకంగాను, ప్రతిష్టాత్మకంగాను చెప్పుకోదగింది ''బెన్‌హర్'' చిత్రం. ''బెన్‌హర్'' అనే వ్యక్తి జీవితకథ ఇది. యం. జి. యం వారు రెండవసారిగా 1957లో ''బెన్‌హర్'' చిత్రాన్ని నిర్మించారు. మిగతా అన్ని సినిమాలకంటె ఇది యం జీ యం వారికి అఖండమైన పేరు ప్రఖ్యాతులు, ఆదాయాలు చేకూర్చింది. ఈ సినిమా ఎక్కడ, ఎప్పుడు, ఎన్ని పర్యాయాలు ఆడినా జనంతండోపతండాలుగా చూ రా రు, చూస్తున్నారు. దీనికి కారణం చిత్రం అన్నివిధాలా ఉత్తమ స్థాయిలో వుండటం. పగ, ప్రతీకారం, కసి, హింసలతోకూడుకున్న ఈసినిమాలో సముద్రపు దొంగలదోపిడీ, సముద్రంపై పడవలమీద యుద్ధాలు, గుర్రాలు నడిపిన చారియట్సు (రథాలు) పందాల విన్యాసాలు, ఏసుక్రీస్తును శిలువవేస్తున్నప్పుడు ప్రకృతి బీభత్సం, క్రీస్తు రక్తం వర్షమైకురవటం, వరదలై పారటం, ఆరక్తంలోతడిసి ప్రజలుపునీతులుకావటం ఇవన్నీ చాలా గొప్పగా చూపబడ్డాయి. అందుకే ఈ సినిమా ప్రజల దృష్టిలో అపూర్వము, అసమాన్యమూ అయింది.

అఖండవిజయం సాధించిన చలన చిత్రంగా చరిత్ర సృష్టించిన ''బెన్‌హర్'' చిత్రానికి 1959 లో మొత్తం పన్నెండు ఆస్కార్ అవార్డుల్లో పదకొండులభించాయి. మరేచిత్రమూ ఇంతవరకు ఈ 'బెన్‌హర్' సాధించిన రికార్డును అధిగమించలేదంటే ''బెన్‌హర్'' గొప్పతనం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు.

—గ్రి. గో. రా.

బిగువైన కథ, పట్టుసడలని కథనం

మగాడు

చిత్రం మొదటిభాగంలో హీరో కనిపించడు; కనిపిస్తే ఆగుండు నటి వాతావరణంమాత్రంకనిపిస్తుంది. అతను ఎప్పుడు కనిపిస్తాడు, ఎట్లా కనిపిస్తాడు అన్న ఆసక్తికలుగుతుంది. ఆసక్తికలిగేందుకూ కారణంవుంది. ఎవరోవస్తారు, క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటాడు, కష్టాల్లో వున్నవారిని రక్షిస్తాడు అన్నవిషయాలు ప్రచారంకావటమే ఆ వ్యక్తి ఎదురుచూపుకు కారణం. ఆ మహానుభావుడు తీరుబడిగా చిత్రం రెండోభాగంలో మొనగాడిలాంటి మగాడుగా దర్శనమిస్తాడు. అంతవరకు ఆసక్తిదాయకంగా సాగిన చిత్రం ఈ 'మగాడు' దర్శనంతో మరింత బిగువు పుంజుకుంటుంది.

ఆ నగరంలో అంతమంది మగాళ్ళుండగా ఈ మగాడికోసమే ఎదురుచూడట మేమిటి అన్న ప్రశ్నకు సరైన సమాధానం ఆ మగాడిని చూసినతర్వాత చిక్కుతుంది. ఈ మగాడు ధైర్యసాహసాలకు పెట్టింది పేరు. దుష్టశిక్షణలో అతని ఆలోచనలు పథకాలు పకడ్బందీగా వుంటాయి. అనుకోని సంఘటన ఎదురైనపుడు దాన్ని ఎదుర్కొని విజయం సాధించటంలో అతనొక అసాధారణ మానవశక్తి. అందుకే ఆ మగాడికోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడుతుంది

ఆ మగాడి పేరు విక్రం (రాజశేఖర్) పోలీస్ డిపార్టుమెంటులో మెరికలాంటి ఆఫీసరు. అతని పచ్చని సంసారాన్ని, ప్రతీకారంతో విచ్ఛిన్నం చేసిన రాక్షసులను పట్టుకునేందుకు ఎంతో శ్రమిస్తాడు. కాని ఈ సాహసచర్యలో తాను పొందవలసిన పదవిని డి.జి.పి అల్లుడైన మరో పోలీస్ ఆఫీసరు అక్రమంగా పొందుతాడు. తాను పొందవలసిన బంగారు పతకాన్ని అతను అందుకుంటాడు దానితో విసిగిపోయి ఉద్యోగానికిరాజీనామాఇస్తాడు వేరేడిపార్టు మెంటులో చేరి అజ్ఞాతంగా వెలుగొందుతాడు.

విక్రంను తొందరపెడిన ప్రభుత్వానికి ఒకోసారి అతని శక్తిసామర్థ్యాలు అవసర మౌతాయి. ఒక మాఫియా గ్యాంగు అపహరించుకుపోయి ఒక రహస్యంలో దాచి, చిత్రహింసలకు గురిచేస్తున్న ఒక కేంద్ర మంత్రి, అంగరక్షకుడి మరో ఇద్దరైనంది అయాకి తెలుసుకొని వారిని రక్షించేందుకు విక్రంపరాక్రమంతోపనిపడుతుంది ఆదిశలో పద్మ, మంత్రిని అతని సిబ్బందిని దాచి వున్న భవనాన్ని నేరుగా చేరటం సాధ్యం కాకపోవటంతో, భూమిలో నిసొరంగం ద్వారా విక్రం ఆ భవనంలోకి ప్రవేశించి బందీలను రక్షించి, ధీర, వీర, శూర మగాడుగా పేరుపొందుతాడు.

ఈ చిన్న కథకు పెద్ద పెద్దసంఘటనలు జోడించి,పట్టుసడలకుండారాబట్టుకవచ్చారు దర్శకుడు కె. మధు. ప్రతి దృశ్యాన్ని గట్టిగాబిగించారు. చిత్రం నడక ఇంగ్లీషు సినిమాల దోరణిలో సాగుతుంది. ఈ చిత్రీకరణే ముఖ్యాతిశ బలం చిత్రానికి.

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

అనుకరణలో అసాధ్యమనిపించారు మధు. ఫైటింగులుకూడా కొత్త ధోరణిలో చూప బడ్డాయి. రాజకీయ రొమ్ముగఱ్ఱ, పోలీస్ డిపార్టుమెంటు కుత్సితంపు నగ్నంగా చూప బడ్డాయి. పి.పి. కృష్ణన్ ఎడిటింగు చిత్రం పరుగుకు మంచి పిటపిలా పనిచేసింది. ఇవన్నీ కలిసి ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటాయి.

ఈ చిత్రంలో ప్రధాన పాత్ర రాజశేఖర్‌ది. ఈ పాత్రలో రాజశేఖర్ గొప్పగా నటించారు. హీరోగా ఈ పాత్రలో ఆయన ఇమేజ్ చాలా రెట్లు పెరిగింది. చిత్రం పూర్తయినప్పుడు ఒకసన్నివేశంలో ప్రమాద వశాత్తు హీరో కాలువిరుగుతుంది. ప్రేక్షకుల అభిమానం దోచుకునేందుకు ఆ గాయ పడిన దృశ్యాన్ని ఎర్రగా గుంద్రని గిరి గిరి చూపారు.

రాజశేఖర్ తర్వాత మురళీమోహన్‌ది చెప్పుకోదగ్గ పాత్ర. డి జి పి గా హుందాగా నటించారు. రాజకీయ నాయకుల పలుకుబడిని నివారించలేక, పోలీసు డిపార్టుమెంట్‌లోని సింహాసన్నని నిర్మూలించలేక ఆత్మాభిమానాన్ని చంపుకున్న అధికారిగా రాణించారు.

ఈ చిత్రాన్ని నిర్మించిన ప్రముఖ సినీనటి జీవిత, ఈచిత్రంలో హీరోయిన్‌గా నటించింది. తన్నింతలో షర్మా దేవు, త్యాగరాజు, దేవదాసు కనకాల, కమలా రెడ్డి, జె వి సోమయాజులు నటనతో వారి స్థాయిని నిలబెట్టుకున్నారు. కె ఎల్. ప్రసాద్ మాటలు చురుగ్గావున్నాయి వేటూరి, సీతారామశాస్త్రి పాటలు, రాజ్-కోటి సంగీతంలో చెరగని ముద్రవేసేవి ఏవీలేవు. వి. ఎజ దాసి కెమెరా పనితనం గుర్తింపుకొచ్చింది.

★

సణుగుడు

(4 వ పేజీ తరువాత)

...ఆసలు పోలీసులనుచూసి ఎవరూ ... ఎందుకు భయపడాలి ... ఒక డి.ఎస్.పైనో, ప్రిన్సిపల్‌పైనో, ఏ ... బల్దిపైనో ... అధికారిపైనో ... చేయడానికి లేదు ... పోలీసుల విషయంలో ఎందుకు ... ప్రశ్న ... ప్రతి ... ఆ ఒక్క ... చూపించి పోలీసులు ప్రజలనెంత భయపెడుతున్నారో గమనిస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. ... పోలీసు ... వ్యవస్థను ... రాజకీయనాయకులు ... మరింత పెంచి పెద్దదిగ చేస్తున్నారు ...

... తప్పు చేయనివారు పోలీసులకు భయపడాల్సిన అవసరం లేదన్నది ఒక మూర్ఖ సిద్ధాంతం; తప్పు చేసినవారు కూడా పోలీసులకెందుకు భయపడాలన్నది నా నమ్మకం. పోలీసు స్టేషన్‌లో జరిగే ... హింసాకాండలు ... పోలీసులకు ... అందుచేతనే ... భయానక వాతావరణం ఏర్పడటం జరుగుతున్నాయి.

ఈ పరిస్థితులలో పోలీసుల అసమర్థతను ఎత్తి చూపడం సాహసం క్రింద పరిగణింపబడటంలో ఆశ్చర్యమేమీ లేదు ...

కార్యాల వ్యతిరేకంగా ... పత్రికా వ్యవస్థలో ... పోలీసు ... అగ్రనాయకులు ... నెల్లూరు పోలీసుల గురించి ... విషయాలు ... ఈ అధికారులు ... పోలీసు స్టేషన్ ... పోలీసు అధికారి ... పోలీసులకు ... ఇలాంటి అధికారులు మన్ననలు ... ఎలా చేస్తారు? పోలీసులాల ప్రతినా నిధి, అసమర్థ ... ప్రయోజనం లేదు ... ప్రలోభాలకు ...

ఇలాంటి అంశాలు వలస ... వాడి ... సాగు ... కాలసం ... ఒక ...

... అనేక రకాలుగా ... ప్రజలను మోసగిస్తున్న ఇటువంటి దగాబ్యాపారులకు శిక్షలేదా? ★

పెండ్లిండ్లు

(6 వ పేజీ తరువాత)

కావలియుడు ధూళిపాం సత్యనారాయణ తనయుడు, ఫిలడెల్ఫియా (అమెరికా)లోని విస్తార్ సంస్థలో అనాటమి - బయాలజీ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ డి.డి.కె. ప్రసాద్ వివాహం 11 తేది తిరుపతిలో జరిగింది.

• • •

మహమ్మదాపురం శ్రీ గడ్డం శివరామిరెడ్డి కుమార్తె రేణుక; పందేరు-శ్రీ పెనాక పెంచలనర్సారెడ్డి కుమారుడు మధుసూదనరెడ్డి వివాహం 11 తేది నెల్లూరు ఆంధ్ర సభ భవనంలో జరిగింది.

• • •

అల్లూరువాసి రిటైర్డ్ డిప్యూటీ కలెక్టరు, పెద్దమనిషి శ్రీ విస్సమనేని వెంకటనర్సయ్యనాయుడు కుమారుడు గోపాలకృష్ణ; నెల్లూరు లక్ష్మీపురం శ్రీ అలదంకి సాయిదయాకరరావు కుమార్తె, రాజోలుపాడు - శ్రీ పెనుబల్లి కృష్ణయ్య దౌహిత్రి, వాసవి వివాహం 11తేది నెల్లూరు అంబేద్కర్ భవనంలో జరిగింది.

• • •

ముత్తుకూరురోడ్డు నాల్గవమైలువాసి, స్వస్థానాన్ని స్వవృత్తి ... యువ వ్యవసాయానికి ... 'లక్ష్మమ్మ' ... గొన్న, ఒదిగుడుతలలేని యువకుడు ... శ్రీ కాటంరెడ్డి మధుసూదనరెడ్డి కుమార్తె విజయ; ... సమితి ... రాష్ట్ర ... పదవి ... సంపాదనారంగంలో ... శ్రీ కాకాని రమణారెడ్డి కుమారుడు ఇంజనీరింగ్ పట్టభద్రుడు గోవర్థనరెడ్డి వివాహం 12 తేది నెల్లూరు టౌనుహాలులో జరిగింది.

• • •

...లో, హైస్కూలు ... ప్రతికరైన ... శ్రీ ... కుమారుడు ... డాక్టర్ ... కుమార్తె ... వివాహం 12 తేది నెల్లూరు ... భవనంలో జరిగింది.

• • •

... శ్రీ జనార్దనరెడ్డి ... వధూవరులను ఆశీర్వదించారు.

• • •

శ్రీకాళహస్తి, వేణుగోపాలస్వామి కాలేజి కరస్పాండెంట్ శ్రీ ఆవుల చంద్రశేఖర రెడ్డి కుమార్తె సరిత; హైదరాబాదు డాక్టర్ డి. గోవర్థనరెడ్డి కుమారుడు కృష్ణసుధామ్ వివాహం 16 తేది హైదరాబాదు ... పార్క్ హోటలులో జరిగింది.

• • •

కోవూరు చక్కెర ఫ్యాక్టరీ మాజీ ఉపాధ్యక్షుడు, ప్రొఫెసరుని ఆధ్యక్షులు కోవూరియుడు శ్రీ యం. రామచంద్రారెడ్డి యం.ఎ., యల్.యల్.బి. కుమార్తె మమతారెడ్డి యం.ఎ., రేపూరు సర్పంచ్ శ్రీ దేవిరెడ్డి నారాయణరెడ్డి కుమారుడు డాక్టర్ మల్లికార్జునరెడ్డి, యం.యస్., డి.ఓ. పరిణయం 16 తేది నెల్లూరు ... లో జరిగింది.

• • •

నెల్లూరు స్వర్గీయ వల్లెకొండ సుబ్బయ్య కుమార్తె నాగేంద్రభారతి; గూడూరు కీర్తిశేషులు విశ్వారి మహదేవయ్య కుమారుడు సాయి వెంకటాచలం నాగేంద్ర వివాహం 16 తేది నెల్లూరులో జరిగింది.

• • •

నెల్లూరులో క్లాస్‌టైపిస్టు ఆనంద గిన సోమ్మరు శ్రీ ... వెంకటరామి ... కుమారుడు ... వెంకటగిరి తెలుగుపండితుడు శ్రీ ... సుబ్రహ్మణ్యం కుమార్తె లక్ష్మి వివాహం 16 తేది వెంకటగిరి ... ఆలయంలో జరిగింది.

• • •

లాయర్ పత్రిక సంపాదకులు శ్రీ తుంగా రాజగోపాలరెడ్డి కుమారుడు శివప్రకాష్; వింజమూరు శ్రీ గణపం ... రెడ్డి కుమార్తె ... వివాహం 16 తేది నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది.

• • •

కొత్తదనానికి యువకులు మార్గాలు వెతుకుతుంటారు. కొత్త వింతగా నే వుంటుంది ఈ పెండ్లిపత్రిక చదవండి—

Praveena tho
Naa
Vivaham
Meeru thappaka raavali
Thedi : 16-8-90
Muhurtham 6-30 & 7-30 a.m.
Vedika : Raghava Kalyana Mandapam, Nellore
Mee
వి jay

ఇది పుల్లంపల్లి విజయకుమార్ రెడ్డి వివాహ ఆహ్వానం. విజయ్ స్వర్గీయ పుల్లంపల్లి కామాక్షమ్మ ... కుమారుడు పుల్లంపల్లి ... తెలియకపోవచ్చు. ఇంగ్లీషు ... ఇంగ్లీషులో ... తెలుగును ఇంగ్లీషు అక్షరాలతో వ్రాసారు కొత్తగా వుందిగదూ! అయితే Vudayam అనేది అలవాటు మీద పొరపాటుగా a m. అనిపెట్టారు! ఆ ... వివాహమాడిన ... శ్రీ కాలంపూడి గోపాలరెడ్డి కుమార్తె. ... ! నీ కొత్త పోకడను డాక్టర్ జె.వి. రెడ్డి అభినందించి తీరతాడు.

— కొరవ సైతాం

జిల్లావార్తలు

(6వ పేజీ తరువాత)

... పాదుకలను ఊరేగించారు. షిర్డిసాయి మందిరం నుండి అంకురార్పణ స్వామివారి దేవాలయంవరకు ఈ ఊరేగింపు జరిగింది. శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శ్రీ బి.ఎం. నాగభూషణం కార్యక్రమం పర్యవేక్షించారు.

దాదర్‌పై కావలి ఖండన

దాదర్ ఎక్స్‌ప్రెస్ రాకపోకలపై ... సమగ్ర దర్యాప్తు జరిపించాలని, కేసును ... కావలికిచెందిన 18మహిళా విద్యార్థి సంఘాల రాష్ట్రపతికి వినతిపత్రం పంపాయి.

సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఒక ప్రజాప్రదర్శన జరిపి, రైళ్ళనిలిపి ఈ దుర్ఘటనకు తమ నిరసన తెల్పింది.

ఓజిలి తీగెల చోరీ

ఓజిలి మండలం కార్లంపాడు గ్రామంలో ఇటీవల దాదాపు 4 కిలోమీటర్ల మేర కరెంట్ తీగలు కత్తిరించారు. ఈ ప్రాంతంలో ఈ చోరీలు ఇటీవల ఎక్కువై, గ్రామాల కరెంటు సౌకర్యం కోల్పోతున్నాయి. పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి, వీటిని అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాపూరు గ్రామసభలకు ప్రజాప్రతినిధుల గైర్హాజర్

రాపూరు మండలంలో రేషన్ కార్డుల పంపిణీ సమస్యల పరిష్కారంకోసం నిర్వహిస్తున్న గ్రామసభల వేదికలకు ఎమ్మెల్యేగాని, మండలాధ్యక్షుడుగాని హాజరుకావడంలేదు. అవసరంగా చిక్కులు కొనితెచ్చుకోవడం ఎందుకనుకుంటున్నారేమో! ఎం.ఆర్.ఓ. శ్రీ బి. వెంకటరత్నం మాత్రం తమ మానాన తాను సభలు నిర్వహించుకుంటూ పోతున్నారు. సెప్టెంబరు 6 తేది వరకు జరుగుతాయి. ★

పేదదేశాలు

(4 పేజీ తరువాత)

ఉదాహరణంలో పూర్వదానికి వెళుతావటం లేదు.

యూరపులోని పలుదేశాలు ఆఫ్రికా దేశాల భూములను నామమాత్రపు లీజుపై తీసుకొని ఈ పనులకార్యాన్ని సాగిస్తున్నాయి.

శిలాజఇంధనవనరుల శాశ్వత ప్రాతిపదికపై లభ్యంకావని, వాటి వాడకంవల్ల భూగోళంవేడెక్కి జలప్రళయానికి దారితీస్తుందని తెలిసినా, సౌరశక్తి పవనశక్తి సముద్ర తరంగ శక్తిలాంటి శాశ్వతశక్తి రూపాలపై తగినంత పరిశోధన జరగటం లేదు.

కారణం - ఉష్ణమండల ప్రాంతాలలో లభించినంతగా పైశక్తి రూపాలు చలి దేశాలలో లభ్యమయ్యే అవకాశం లేకపోవటం కావచ్చు: లేదా వర్ధమాన దేశాలు తమ క్రియాశక్తిని పెంచుకుని, తమ పర్యావరణాన్ని ధ్వంసం చేసికొని, తమ సహజవనరులను అతితక్కువగా సరఫరా చేస్తున్నప్పుడు శాశ్వత శక్తి రూపొందించటానికి ఖర్చుపెట్టడం ప్రస్తుతానికి అనవసరమని భావించటమూ కావచ్చు.

పేద దేశాల శాస్త్రజ్ఞులకు సరే అలాంటి ఆలోచన కలలో కూడారాదు.

ఏది ఏమైనా దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ చెప్పినట్లు ''ప్రపంచంలో జరిగే శాస్త్రపరిశోధనల్లో 97 శాతం ధనిక దేశాల అవసరాలకు మడుగులొత్తేవేగాని, పేదదేశాల అత్యున్నతికి అనువైనవికావు'' అంతేకాదు అవి పర్యావరణ పరంగా నీతిహీనమైనవి కూడా!

అంతరిస్తున్న అటవీ సంపద

పేదదేశాల ఇంధన సమస్యలలో వంటచెరకు కొరత ముఖ్యమయినది. వర్ధమాన దేశాలలో 80 శాతం మంది ప్రజలకు వంటచెరకు అందుబాటులోలేదు. కరువు పండా కూడ నోచని నిరుపేదలు; అకూడు వండుకోటానికి కట్టెపుల్లలకోసం ప్రతిరోజూ [illegible] కిలో మీటర్లు తిరగాల్సి వస్తోంది.

అడవులు సమృద్ధిగానున్న రోజులలో ఆహారలేదుగాని. నాగరికత పెరిగేకొద్ది అడవులు అంతరించటం మొదలైంది. అటవీ క్షీణతకు కారణాలు ముఖ్యంగా జనాభా పెరుగుదల, పోడు వ్యవసాయం, మేకల గొర్రెల పెంపకం, అని చెప్పి ప్రభుత్వవర్గాలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయి. జనాభా పెరుగుదల ఒక ముఖ్యకారణమయితే అటవీశాతం తరుగుదలకు ప్రజల జీవనప్రమాణం మెరుగుదలకు ప్రత్యక్ష సారూప్యం వుండాలి. మనిషి జీవర్పనలా–జైనా బ్రతకటానికి అవసరమైన కనీస కాలరీల మోతాదుకూడా తగ్గించి దారిద్ర్యరేఖను మరీ దిగువగాచూపి లక్షలమంది దారిద్ర్యరేఖను దాటినట్లుగా చాటుకొని తృప్తిపడాల్సిన దుస్థితి కలిగేదికాదు. పోడు వ్యవసాయం చేసుకొని బ్రతికే గిరిజనుల్లో అత్యాశనే నమ్ముకొని లక్షాధికారులైనవారులేరు. పశుజాతి పెంపకంకూడ అడవులను నాశనం చేసే స్థితికి ఎదగలేదని పర్యావరణ శాస్త్రజ్ఞులు లెక్కలు కట్టి మరీ చెప్పారు.

పైన పేర్కొన్నకారణాల వల్ల ఎంతో కొంత తరుగుదల లేదనిలేదుగాని, పరిశ్రమలకోసం - [illegible] టాకర్ల [illegible] కోసం [illegible] అతిరక్కువ శాతం మాత్రమే వుంటుంది.

ఉదా. 1986 లో ఉష్ణమండల అరణ్యాలలో 14 కోట్ల 60 లక్షల క్యూబిక్ మీటర్ల కలపను నరికివేయగా అందులో 65 శాతం అభివృద్ధిచెందిన దేశాలకు ఎగుమతి చేయబడింది.

మన అంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు మూడు వారాల క్రితం ఏజన్సీ ప్రాంతాల్లో ప్రైవేటుభూముల అడవుల నరికివేతకు అనుమతిచ్చింది. అటవీ ప్రాంతాన్ని ప్రైవేటు భూములుగా అక్రమంగా పట్టా సంపాదించి అతర్వాత అడవులను నరికి సొమ్ముచేసుకునే పెద్దమనుష్యులకు వెన్నుకాసే ప్రభుత్వాలు, మేకలను గొర్రెలను సాకుగా చూపటం [illegible] గలవు?

ఉష్ణమండలం అరణ్యాలు నాశనంకావటంతో భూమిమీద ఆక్సిజన్‌కొరత ఏర్పడుతుంది. ప్రస్తుతం సాలుకు వెయ్యికోట్ల టన్నుల దొవ్వన ప్రాణవాయువు తగ్గిపోతోంది. ఈ లెక్కన వచ్చే శతాబ్ది మధ్యకాలంనాటికి ఆక్సిజన్‌కొరత ఏర్పడటం తథ్యం. జపాన్‌దేశపు ముఖ్యనగరాలలో ఈ దుస్థితి ఇప్పటికే దాపురించింది. మన కలకత్తాలోకూడా ఆక్సిజన్ కరవైనట్లు వార్తలు మనం చదివాం.

ఉష్ణమండల అరణ్యాలకు, ఆ ప్రాంతాల భూసారానికి విడదీయరాని సంబంధమున్నది. ఉష్ణమండలాలలో సహజంగానే భూసారం తక్కువగా వుంటుంది. దానికితోడు అటవీ క్షీణత భూసారాన్ని పూర్తిగా హరింపచేస్తుంది.

రసాయనిక ఎరువులనుపయోగించి భూసారాన్ని పెంపొందించ పూనుకోవటం కేవలం స్వల్పకాలిక ప్రయోజనాలను మాత్రమే ఇవ్వగలదు. వరేళ్ళలోపే భూసారం గణనీయంగా పడిపోతుంది. అసలు రుగ్మతను గుర్తించకుండా మరింత ఎరువులను వాడటమన్నది మనకలవాటైంది. దానివల్ల మనదేశంలో 3 కోట్ల 60 లక్షల హెక్టార్ల భూమిలో ఉప్పుచయాలు ఏర్పడి, భూసారం తుడిచి పెట్టుకపోయి, వ్యవసాయానికి పనికిరాకుండాపోతున్నాయి. మితిమీరి యూరియావాడిన ప్రతిఫలం ఇది.

సేంద్రియ వ్యవసాయం

ఉష్ణమండల ప్రాంతాలకు అనువైనది సేంద్రియ వ్యవసాయం. జీవన ఎరువులు నత్రజనిని నేలలో కూరపెట్టడమేకాక, జీవపదార్థ సంయోగ చర్యలను ప్రోత్సహించి నేలను సారవంతం చేస్తాయి. అజొల్లా రిజోబియం, సింహరిత, నాచు వంటి జీవన ఎరువులు నత్రజనిని పెంపొందిస్తాయి. మన ప్రాంతాలలో పొలాలలో పిల్లిపెసర పెంచి వాటిని నేలలో కలియ దున్నటం ఒక పద్ధతి.

ఆఫ్రికాలో హెక్టారుకు 881 కేజీల నత్రజనిని అందించే గడ్డి రకాలను గుర్తించారు. ''ఎలిఫెంట్ గ్రాస్'' అనే గడ్డిలో హెక్టారుకు 775 కేజీల నైట్రోజన్, 980 కేజీల పొటాషియమ్ 186 కేజీల కాల్షియం, 108 కేజీల మెగ్నీషియమ్ లభిస్తాయి.

రసాయనిక ఎరువుల అత్యధికంగా వాడే పంజాబ్ హర్యానాలలో హెక్టారుకు 180 కేజీలు మాత్రమే వాడుతున్నాం దీన్నిబట్టి చూస్తే సజీవ ఎరువుల్లో ఎన్నిరెట్లు ఎక్కువగా పోషక పదార్థాలు లభిస్తాయో తెలుస్తుంది.

ఆరోగ్య ప్రమాదానికి వెరచి అమెరికా ఇంగ్లండ్ ఆస్ట్రేలియా దేశాలలోకూడ సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టారు.

మన దేశంలో రసాయనిక ఎరువుల కంపెనీలుకూడా సేంద్రియ ఎరువులను వాడాలని చెపుతున్నాయి [రాష్ట్ర టెక్నికల్ సెమినార్లలో] 1987 సం॥ ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి అధి భారత సదస్సు తీర్మానంలో సజీవ ఎరువులను, సేంద్రియ ఎరువులను అభివృద్ధి పర్చాలని గుర్తించినవిషయం గమనార్హం.

రసాయనిక ఎరువులను మితిమీరివాడటం మంచిదికాదని వారే ఒప్పుకుంటున్నారు. అధిక దిగుబడులమీద జరిగిన దీర్ఘకాలిక పరిశోధనలనుగమనిస్తే సేంద్రియ ఎరువులను వాడకుండా చేసిన పరిశోధనలే లేవు.

కాని ఈ విషయాలు సామాన్యరైతులకు అందుబాటులోలేకుండా–కాని టీవి పత్రికల ద్వారా, వార్తా పత్రికల ప్రకటనల ద్వారా మరింత పెట్టి వ్యాపారాన్ని వృద్ధిచేసుకుంటున్నారు.

ఈ రెండు నాలుకల ధోరణివల్ల జరిగే పరిణామాన్ని వారు భారుదలేయటంలేదు.

ఈ పరిస్థితి నుండి బయటపడాలంటే శాస్త్రపరంగా రాజకీయంగా సామాజిక పరంగా కొన్ని అతిముఖ్యమయిన చర్యలు చేపట్టాలి.

ఉష్ణమండల ప్రాంతాల కనుగుణంగా తీసికోవలసిన భూసారపరిరక్షణ చర్యలపై విస్తృతపరిశోధనలు జరగాలి [ఈ విషయమై నేటికీకూడ సమగ్రపరిశోధనలులేకపోవటం విచారకరం] సేంద్రియ వ్యవసాయానికి తగినంత గుర్తింపునిచ్చి ప్రాచుర్యంలోనికి తీసుకరావాలి. అడవులనరికివేతను అరికట్టే చర్యలు తక్షణమే చేపట్టాలి. శాశ్వతశక్తి రూపాలపై పరిశోధన ఉధృతంచేసి సహజవనరుల దుర్వినియోగాన్ని అరికట్టాలి

అన్నిటికీమించి, ''అభివృద్ధి''ని గూర్చి మనలో పేరుకపోయిన తప్పు ఆలోచనల నుండి విముక్తులంకావాలి. అభివృద్ధిచెందిన దేశాల అడుగులకుమడుగులొత్తుతూ, వాళ్ళ అవసరాలకు అహర్నిశం పాటుపడుతూ తమ జీవావరణ సమతౌల్యాన్ని సర్వనాశనం చేసుకోకుండా, పర్యావరణపరంగా సమగ్రమయిన అభివృద్ధిని సాధించటానికి నడుంకట్టాలి

ప్రజాభిప్రాయాన్ని సన్మార్గంలో పెట్టడానికి శాస్త్రవేత్తలు సంఘసేవకులు స్వచ్ఛంద సేవాసంస్థలు నిర్విరామంగా పాటుపడాలి పర్యావరణ పరిరక్షణే తమ ఏకైక ధ్యేయంగా ప్రణాళికా రచనకు ప్రభుత్వం పూనుకోవాలి.

అప్పుడే కన్నతల్లిలాంటి పుడమితల్లిని తర్వాతి తరాలకకూడ నివాసయోగ్యంగా మిగిల్చినవాళ్ళమౌతాము.

జాతిపిత మహాత్మాగాంధీ మాటల్లో ''ఉప్పు తన స్వాభావికమైన ఉప్పదనాన్ని పోగొట్టుకుంటే ఆ ఉప్పదనాన్ని సమకూర్చడం మనకుసాధ్యమా?!

అలాగే భూమిలో భూసారం మృగ్యమైనప్పుడు దానిని కృత్రిమంగా సమకూర్చగలమని విర్రవీగడం కేవలం భ్రమమాత్రమే. ★

(అయిపోయింది.)

గ్రంథసమీక్ష

(4వ పేజీ తరువాత)

పెట్టారు''. అన్నారట శ్రీకృష్ణరావుతో! ఈ మాట చెప్పిన తర్వాత కృష్ణారావు తండ్రి చనిపోవటం సరిగ్గా శ్రీ స్వామి చెప్పినట్టు 120 వ రోజు ఆ ఇంట్లో పెద్ద కర్మ జరగటం, ఆ కార్యం జరిగిన మూడవ రోజు కృష్ణారావు మామ స్పర్థలు పెంచుకొని వేరేపోయి పెళ్లి వంట చేసుకోవడం జరిగింది.

ఈ పుస్తక రచయితల్లో రెండవవాడు శ్రీరామావధానం శ్రీశైలంగారు. భగవద్గీత, భాగవతాల్లోని ఆధ్యాత్మిక విషయాలను శ్లోక తాత్పర్యాలతో సందర్భోచితంగా ఈ పుస్తకంలో వుదహరించటం బాగుంది.

ఆధ్యాత్మిక జీవనసాధనకు వెంకయ్య స్వామి బోధించిన ఉపదేశాలు, ఆయన సందేశాలు భక్తజనుల హృదయాల్లో [illegible] శ్రీ దంపూరు రామకృష్ణ ఈ పుస్తకం ద్వారా వెదజల్లారు.

సినిమా

(9 వ పేజీ తరువాత)

[illegible] నటిస్తున్నారు. వెల్లూరి [illegible] పి. ఎస్. రామచంద్రరావు ఈ చిత్రానికి దర్శకుడు.

"అంజలి" బేబీ షామిలి

''అంజలి'' చిత్రంలో నటించిన బేబీ షామిలి వయసు మూడేళ్ళే. ఆ చిత్రంలో ఆ పాపచేత డైరెక్టర్ మణిరత్నం ఎంత బాగా నటింపచేశాడో తెలిసిందే. తనకెంత పేరువచ్చిందో తెలుసుకునే జ్ఞానం ఆ అమ్మాయికిలేదు. కాని, ఆఅమ్మాయి పేర అభిమాన సంఘాలు స్థాపిస్తామని మన రాష్ట్రంలోని పలుచోట్లనుండివచ్చిన అసంఖ్యాక ఉత్తరాలనుచదివి ఆఅమ్మాయితండ్రి ఉక్కిరిబిక్కిరి అయిపోవటానికి బదులు ముక్కున వేలేసుకుంటున్నారు. ''ఇప్పుడే షామిలి మూడోఏట ప్రవేశించింది. అభిమాన సంఘాలంటే ఏమిటో తెలిసే వయసుకాదు. వీళ్ళ ఉత్తరాలకు జవాబు ఏమని రాయాలో నాకు తెలియటంలేదు'', అన్నాడు బాబు.

గాయకుడైన నిర్మాత

ఇటీవల చాలమంది నిర్మాతలు వేషాలు వేస్తూండే ఒంగోలువాసి పోకూరి బాబూరావు ఒకడుగు ముందుకువేశాడు. ఈయన నిర్మించే ''ఎర్రమందారం'' చిత్రంలో ఈయనొక పాట పాడేశాడు. బాలు ఒకవేళ మరీ బిజీ అయిపోతే ఇతర నిర్మాతలు ఇబ్బంది పడవవసరంలేదు. పోకూరి బాబూరావు నిక్షేపంగా పాడేస్తాడు. ''ఎర్రమందారం'' ఆగస్టు 15న ఒంగోలులో ప్రారంభమైంది. ఒకే షెడ్యూల్లో ఆ ప్రాంతాల నందనవనం, పూరెళ్లగుంటపాలెం, ఉలవపాడులో సెప్టెంబర్ 20కి షూటింగ్ పూర్తి చేసుకుంటుంది. రాజేంద్రప్రసాద్, యమున, పి ఎల్. నారాయణ, నర్రా, సంజీవి, జయలలిత, శైలజ నటిస్తున్నారు. కథ, సంభాషణలు: ఎం. వి. ఎస్ హరనాథరావు. సంగీతం: చక్రవర్తి. దర్శకత్వం: ముత్యాల సుబ్బయ్య

మయూరి సుధకు అపరాధం

పదినుండి 45 మధ్య వయసుగల మహిళలు శబరిమలై ఆలయ అవరణలోకి ప్రవేశించడం పై మతపరంగా ఒక నిషేధం అనాదిగా ఉంది. దాన్ని ఉల్లంఘించి అక్కడ ''నంబియార్ తెరువడిలై''అనే చిత్రంలో నటించినందుకు మయూరి సుధతోపాటు మరో అయిదుగురికి కొట్టాయం కోర్టులో వెయ్యి రూపాయల జరిమానా చెల్లించాలని, లేనిపక్షంలో ఒక్కొక్కరు మూడుమాసాల సాధారణ కారాగారవాస శిక్ష ననుభవించాలని మేజస్ట్రేటు తీర్పు చెప్పారు. సుధ జరిమానా చెల్లించేసింది. మనరాష్ట్రంలో ఎన్నో పవిత్రమైన ఆలయాల్లో హీరో హీరోయిన్ల డ్యూయెట్లు ఎంతో శృంగారంగా చిత్రీకరిస్తుంటారు. కాని, అలా అభ్యంతరం చెప్పేభక్తులు మనవాళ్ళలోఎందరు? పైగా ''మా గుడిలో ఫలానా చిత్రం షూటింగు జరిగింది''అని ఎంతో గొప్పగా చెప్పుకోవడమూ కద్దు ★

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రూ. 75-00
ఆరు నెలలకు	రూ. 40-00
విడి ప్రతి	రూ. 1-50

పరిపూర్ణ జీవితం గడిపిన
పుణ్యాజీవికి కన్నీటి నీరాజనం!



ఇందుకూరుపేట (కొత్తూరు) గ్రామపంచాయతి సర్పంచ్‌గా స్వగ్రామంలోనేకాక
పరిసర పల్లెల్లోనూ పెద్దమనిషిగా పేరు తెచ్చుకున్న సేవా తత్పరుడు
ఉన్నత పాఠశాల స్థాపనతో స్వగ్రామానికి విద్యాభిక్ష పెట్టిన దానశీలి
మా అందరి అభివృద్ధిని ఆకాంక్షించి, మమ్మల్ని ప్రోత్సహించిన మా...

గునుపాటి సుబ్బరామరెడ్డిగారు

తే 27-8-1990 ది సోమవారం పరమపదించారు. పరిపూర్ణ జీవితం గడిపి, ప్రశాంతంగా
కనుమూసిన ఆ పుణ్యాజీవికి మా కన్నీటి నీరాజనం సమర్పిస్తున్నాము.

సోదరులు	చెల్లెళ్లు	కుమారులు	కుమార్తెలు
గునుపాటి రామచంద్రారెడ్డి	టి. రుక్మిణమ్మ	గునుపాటి వెంకటకృష్ణారెడ్డి	కె. నిర్మలమ్మ
గునుపాటి శ్రీనివాసులురెడ్డి	డి. పద్మావతమ్మ	గునుపాటి జనార్దనరెడ్డి	ఎ. విమలమ్మ
గునుపాటి రంగారెడ్డి		గునుపాటి రామమోహనరెడ్డి	డి. లలితమ్మ

ఉత్తరక్రియలు

5.9.90 తేది బుధవారం నిలుపు. **6.9.90** తేది గురువారం ఎత్తురేవు
ఇందుకూరుపేట (కొత్తూరు) లోని మా స్వగృహమున జరుగును.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore